


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 30 ఆగస్టు 2025

పేజీలు 18


# అధికారంలో ఉన్నా.. అంతా నా ఇష్టం



**అధికారం మాదే... అంతా నా ఇష్ట ప్రకారమే జరగాలి... కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పలుకుబడి ఉంది. నేను చెప్పిందే వారకి వేదం.. నేను చెప్పిందే వారికి శాసనం.. అధికారం మాదే కనుక అంగన్వాడి సెంటర్ కి వెళ్లేదే లేదు.. పిల్లల చదువులు నాకనవసరం... నాకు నచ్చితే పౌష్టికాహారం ఇస్తా లేదంటే అది కూడా ఇవ్వను. ఎవరు ఏం చేసుకుంటారో చేసుకోండి అనే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు ఉంది..**

## నన్నెవరూ ఏమీ చేసుకోలేరు

- అంగన్వాడి సెంటర్ కు తరచూ డుమ్మా... సెంటర్ కు తాళాలు
- పిల్లలకు చదువు లేదు... ఆలనా పాలనా అంతకూ లేదు
- సకాలంలో పోషకాహారం అందక... పిల్లలు గర్భిణీలు ఆవేదన
- పోతుకుంట పంచాయతీలో ఓ అంగన్వాడీ టీచర్ రాజకీయ బాగోతం ఇది

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:
ధర్మవరం మండలం పోతుకుంట పంచాయతీలోని ఓ అంగన్వాడీ టీచరమ్మ బాగోతం. ప్రస్తుతం ఆమె పరిస్థితి చూస్తుంటే అన్నంతపనే చేస్తోంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ అంగన్వాడీ టీచరమ్మకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లుంది. పై స్థాయి అధికారులు అధికారినిలపై పెత్తనం చెలాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అన్న విమర్శలు మండల వ్యాప్తంగా వినిపిస్తోంది. దీంతో ఆ టీచరమ్మ కు భయపడి ఎవరు ధర్మవరం సెంటర్లోనే నోరు మెదపలేని పరిస్థితి ఉండడంతో... ఆమె ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది. ఏకంగా తాను పనిచేసే అంగన్వాడి సెంటర్ కు నిత్యం తాళాలు వేసి తన నియంతృత్వ ధోరణిని

మిగతా 2లో



## ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, తహశీల్దార్ సురేష్ బాబు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన బిజెపి నుండి సాకే ఓబులేసు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎం.ఆర్ కరీం, జేఎస్పి నుండి ఎల్కే. రామంజి, బీఎస్పీ నుండి ఎస్.ఆంజనేయులు, పాల్గొన్నారు.



## నాటు సారాను తరిమికొడదాం
### ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..

**నాటు సారా రహిత జిల్లాగా అనంతపురం జిల్లా**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :
నాటసారా రహిత జిల్లాగా అనంతపురం జిల్లాని ప్రకటించడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో నవోదయం 2.0 పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 104 గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. నాటుసారా నిర్మూలనపై ఎప్పటికప్పుడు రైడ్స్ చేయాలన్నారు. ఎక్సైజ్ పోలీస్ అధికారులు కూడా వేగవంతంగా ఆలోచించి నాటుసారాని దూరం పెట్టేందుకు చర్య లు చేపట్టాలన్నారు. ఇందులోభాగంగా నవోదయం 2.0, నాటసార నిర్మూలన కార్యక్రమం.. కంట్రోల్ రూమ్ నంబర్ 14405.. నాటసారాని తరిమికొడదాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ ఎక్సైజ్ శాఖ రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## పెన్నహెూబిలం కార్యనిర్వహణాధికారి కార్యాలయం ఖాళీ

04










## బెలుగుప్ప గ్రామంలో కోలాహలంగా వినాయకుల నిమజ్జనం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. స్థానిక శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో ఉదయం స్వామి వారికి ప్రభాత సేవ, అర్చన, మంగళహారతి నిర్వహించి మధ్యాహ్నం వచ్చిన భక్తులకు అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు బెలుగుప్ప గ్రామంలో వివిధ కాలనీలలో నెలకొల్పిన వినాయకులను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలో వినాయకుని విగ్రహాలను నుంచి పురవీధుల గుండా శ్రీ విఘ్నేశ్వర దేవాలయం సభ్యులు ప్రత్యేక వస్త్రధారణ (టోపీలు, కండవాళ్ళు, భజన పాటలతో మహిళలు కోలాటాలతో) పెద్దలు, యువకులు, అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ఒకరు ఒకరు రంగులను పూసుకుంటూ డ్రమ్స్ లు తప్పెట్ల తో వినాయక పాటలకు అనుగుణంగా యువత నృత్యం చేసుకుంటూ పురు వీధుల గుండా వినాయకులను ఊరేగింపు ద్వారా మాంగోటి చెరువులో వినాయకులను నిమజ్జనం చేయడం జరిగింది. ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

## సంకల్పమే ఆలంబనగా... కోచింగ్ లేకుండా డీయస్సీలో ప్రతిభ



గుత్తి, మేజర్ న్యూస్ : ఒక వైపు కుటుంబం బాధ్యతలు మరోపక్క సంకల్పబలం. పట్టు విడవ కుండా నిరుత్సాహం చెందకుండా, కోచింగ్ లేకుండా ఇంటిలో చదువుకుంటు మేగా డీయస్సీలో మంచి మార్కులు సాదించి ఉత్తమ ర్యాంకుతో ఉపాధ్యాయురాలుగా ఇందిర ఎంపికయ్యారు. మండలంలోని జక్కలచేరువు గ్రామానికి చెందిన అర్చకులు నిఖిల్ భార్య ఇందిర ఎలాంటి కోచింగ్ లేకుండా పట్టుదలతో చదవుకోని ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. తోండపాడు గ్రామంలో రంగనాథ స్వామి అలయంలో అర్చకులు స్వామి కి సేవలు అందిస్తున్న నిఖిల్ భార్య ఇందిర ఇంట్లో పిల్లలను కుటుంబం చూసుకుంటు విజయం సాదించినందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బందువులు అభినందనలు తెలిపారు. విజయం సాదించిన ఇందిర కుటుంబ సభ్యులతో రంగనాథ స్వామి అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డీయస్సీ అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండువగా వినాయక నిమజ్జనం

**బైరసముద్రం ఎస్సీ కాలనీలో నిమజ్జనానికి భారీగా తరలి వచ్చిన యువకులు**





బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బైరసముద్రం గ్రామంలో వినాయక నిమజ్జనం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనానికి భారీగా పక్కనే ఉన్న కర్నాటక ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొని, యువకులు భాజా భజన్త్రీలతో వినాయక నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వినాయక అసోసియేషన్ మెంబర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డూ వేలం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని జక్కల చేరువు గ్రామంలో వినాయకుని లడ్డూను శుక్రవారం వేసిన వేలంలో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్ రూ. 69000లు దక్కించుకున్నారు. గ్రామంలో మూడు రోజులు పాటు కొలువైన వినాయకస్వామి నైవేద్యంగా సమర్పించిన లడ్డూ ను వేలం వేశారు. ఆధిక మేత్తాన్ని వేచ్చించిన వారికి వాటిని ప్రసాదంగా అందజేస్తారు. అనంతరం కొలువైన వినాయక స్వామి విగ్రాహన్ని నిమజ్జనం చేశారు. వీటితో పాటు మండలంలో కొలువైన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కమీషనర్ జబ్బర్ మీయా, తహశీల్దార్ పుణ్యవతి, సిఐ వేంకటేశ్వర్లు, ఏస్ ఐ సురేష్ తమ సిబ్బందిచే పర్యవేక్షించారు.

# అధికారంలో ఉన్నా.. అంతా నా ఇష్టం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రదర్శిస్తోంది. దీంతో పిల్లలకు చదువులతో పాటు పౌష్టికాహారం అందక ఆకలితో అలమటించే పరిస్థితి ఆ సెంటర్లో ఏర్పడుతోందని అధికార పార్టీకి చెందిన కొందరు పేర్కొనడం విశేషం.

**సెంటర్ కు ఏకంగా తాళాలు... పౌష్టికాహారం అందక గర్భిణీలు చిన్నారులు ఆవేదన...**

పోతుకుంట పంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ కు అంగన్వాడీ టీచర్ గా చేసే ఆ మేడం ఏకంగా సెంటర్ కు నిత్యం దుమ్మా కొడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో శుక్రవారం నేటి దినపత్రిక సూర్య ఆకస్మిక తనిఖీ చేయగా అంగన్వాడీ టీచర్ సెంటర్కు పూర్తిగా దుమ్మా కొట్టగా అక్కడ పనిచేసే ఆయా ఉదయం 11 గంటలకే సెంటర్కు తాళాలు వేసి వెళ్లిపోయారు. ఈ విషయంపై స్థానికులను ఆరా తీయగా టీచర్లు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అంతా ఆ భగవంతునికే తెలియాలని పేర్కొనడం గమనార్హం.

**పై అధికారులపై నిత్యం పెత్తనం చెలాయిస్తూ...**

అధికారమే తమ కుటుంబానికి చెందిందన్నట్లు పోతుకుంటలో పనిచేసే అంగన్వాడీ టీచర్ నిత్యం విధులను మరిచి పై అధికారులపై పెత్తనం చాలా ఇస్తూ... సామ దాన దండోపాయాలను ఉపయోగించి అందరిని తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ఉండే తాపత్రయం అంగన్వాడి సెంటర్ పై ఉండదన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేయడం విశేషం. ఏ అధికారిని అయినా తన మాట తినకపోయినా... తన విధులు బాధ్యతలపై ప్రశ్నించినా... తన అధికార బలాన్ని ఉపయోగించి తమ అడుగులకు మడుగులొత్తే కొందరిని వెంటేసుకుని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ... మరోవైపు భయభ్రాంతులకు గురి చేస్తూ తమ ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

**సెంటర్ కనిపించకుండా... బోర్డును సైతం తొలగించి..**

పోతుకుంట లో అంగన్వాడి సెంటర్ మరెవరికి తెలియకూడదని ఆ టీచర్ అమ్మ పన్నాగం పన్నినట్లు తెలుస్తోంది. ఎవరైనా తమ అంగన్వాడి సెంటర్ కు బోర్డు వేసుకొని నిత్యం అందరికీ కనిపించేలా ఏర్పాటు చేసుకుంటారు. అయితే ఇక్కడ ఆ టీచరమ్మ మాత్రం తమ అవినీతి అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనని సెంటర్ ను సెంటర్ గా చూడకుండా ఉన్న బోర్డును సైతం తొలగించి అంగన్వాడి సెంటర్ లోపల నింపాదిగా భద్రపరిచినట్లు తెలుస్తోంది. ఎవరైనా గ్రామానికి వచ్చి ఎక్కడ పరిశీలిస్తారో... తాము విధులకు దుమ్మా కొడుతున్న విషయాన్ని ఎక్కడ బయట పెడతారననీ ఏకంగా బోర్డు నే తొలగించడం చూస్తుంటే ఆమె అధికార దర్పం ఏ స్థాయిలో పనిచేస్తుందో చెప్పకనే తెలుస్తోంది.

**అంగన్వాడి సెంటర్లపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి...**

అంగన్వాడి సెంటర్లలో పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ ముసుగులో కొందరు అంగన్వాడి టీచర్లు పెత్తనం చాలా ఇస్తూ ఉన్నతాధికారులకు కంటగింపుగా మారుతున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వమైనా ఇలాంటి ఆధిపత్య ధోరణికి చెక్కు పెడుతూ అంగన్వాడి సెంటర్లకు పూర్వవైభం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే వివిధ పథకాలు పౌష్టికాహారం నేరుగా లబ్ధిదారులకు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అధికారుల నిర్లక్ష్యానికి మున్సిపల్ చైర్ పర్సన్ కంటతడి

**రూ.లక్షల విలువ చేసే మోటర్లు మాయమైనా పట్టించుకోరా?**

**సమాధానం చెప్పకుండా మాట దాటేసిన మునిసిపల్ అధికారులు**





గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణ అభివృద్ధి పై మున్సిపల్ అధికారులకు చెప్పిన వివిధ పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా మాట దాటేయడంతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం భావోద్వేగంతో నడిచింది. గుంతకల్లు పట్టణంలోనే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని ఆధ్వర్యంలో శుక్రవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పలు కౌన్సిలర్లు వారి వార్డులలో ఉన్నటువంటి వివిధ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. వార్డులలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కౌన్సిలర్లు లింగన్న, ఫ్లయింగ్ మాబు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నా పింఛన్లను రద్దు చేయడం ఎంతవరకు న్యాయమని, ప్రభుత్వ ఆస్పత్రిలో లంచాలు లేనిదే పనులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు విలువ చేసే పంపింగ్ మోటర్లు మాయమై నెలన్నర రోజులు అవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని, కేవలం రూ.50 వేలు మాత్రమే విలువ చేసే వస్తువుల మాయమైనట్లు మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం ఎంతవరకు న్యాయమని మండిపడ్డారు. మోటర్లు మాయమైన విషయంపై అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కౌన్సిలర్లు గట్టిగా నిలదీశారు. దీనికి మున్సిపల్ కమిషనర్ ఇద్దరు సిబ్బందిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని మాట దాటేశారు. ఇదే విషయమై చైర్పర్సన్ సమాధానం చెప్పాలని కౌన్సిలర్ గట్టిగా అడగడంతో అధికారులకు ఎన్నిసార్లు చెప్పాలని ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని మీ వల్ల నేను మాటలు పడాల్సి వస్తుందని మునిసిపల్ చైర్ పర్సన్ కంటతడి పెట్టుకున్నారు. మోటర్లు మాయమైన విషయంపై అందరూ ఎంత నిలదీసిన మున్సిపల్ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారు. కౌన్సిలర్ సుధాకర్ మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుంచి పనులు చేసిన కాంట్రాక్టర్లకు మున్సిపల్ అధికారులు బిల్లులు పెట్టకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిందని వాటిని పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు ఎలా ముందుకు వస్తారని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గ ఎమ్మెల్యేకు నాయకులకు చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కంబదూరులో ఘనంగా వినాయకుల నిమజ్జనం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలో వాడవాడలో వెలసిన వినాయకులను వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడవరోజు శుక్రవారం వినాయకులను ఘనంగా నిమజ్జనం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత వినాయక విగ్రహాలకు మూడవరోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో వెలసిన వినాయక విగ్రహాలు బాగేపల్లి వారి విగ్రహం, వైఎస్ఆర్ సర్కిల్, పాత మార్కెట్, పుట్టన్న గారి వీధి, కోట వీధి, కొత్త ఎస్సీ కాలనీ, పాత ఎస్సీ కాలనీ, గుండ్లపల్లి తదితర కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మండల కేంద్రంలో పురవీధుల ఊరేగింపుతో యువకులు, పెద్దలు, మహిళలు కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా గణనాథుడి నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నిమర్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ లోకేష్ తన సిబ్బందితో గట్టి బందా బస్ ఏర్పాటు చేశారు.



## పంపనూరులో ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం

ఆత్మకూరు, మేజర్ న్యూస్ : శుక్రవారం నాడు భాద్రపద మాస శుద్ధ సృష్టి సందర్భంగా పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానంలో స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు, మహా నైవేద్యం, మహా మంగళహారతి, పల్లకి సేవ, పంచామృతాభిషేకం, అర్చన, అలంకారాలు, ఆకు పూజలు నిర్వహించడమైనది. అనంతరం స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు నినాదాలు చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణం తర్వాత అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. దేవస్థాన అధికారులు, అర్చకులు వేడుకలను మంచి విధంగా నిర్వహించారు.

## బాల్యవివాహాలను ఆపుదాం.. అమ్మాయిల ఆరోగ్యాన్ని రక్షిద్దాం..

### జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి రాజశేఖర్



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం బాల్య వివాహాలు నిరోధించడంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి రాజశేఖర్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలవివాహాలను ఆపుదాం బాలికల ఆరోగ్యాన్ని కాపాడుదాం అని తెలిపారు. ఇందులో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను బాల్య వివాహాలు నిరోధించుటకు గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటు చేసి బాల్య వివాహాలు వధూవరులకు మరియు సమాజానికి పెద్దచేటని అవరోధమని వీటిని తక్షణము నిరోధించాలని తెలిపారు.అదేవిధంగా బాల్య వివాహాలకు సంబంధించిన జీవోలు 31 39 ఆవశ్యకతల గురించి కూడా వివరించడం జరిగింది బాల్య వివాహాలపై అవగాహనతో చక్కని మ్యూజిక్ తో అందరినీ ఉత్తేజ పరచుటకు ఎంపీడీవో కుల్లాయి స్వామి బాల్య వివాహాలపై రెండు పేరడీ పాటలను కూడా చక్కగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి శ్రీ రాజశేఖర్. గవర్నమెంట్ లాయర్ లు మహేష్, అనూష. విజయదుర్గ ఆర్ఎంహెచ్వో డాక్టర్ హేమలత ట్రైబల్ వెల్ఫేర్ సూపర్డెంట్ డి సురేష్. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ రెడ్స్ ఎన్జీవో తరపున అనిత పీహెచ్సీ తరపున రవి సూపర్వైజర్. ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ. ఏపిఎం దేవానంద ఫిలిప్స్,మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గౌస్,ఎంపీడీవో పి.కుళాయి స్వామి వెలుగు మహిళా సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు వెల్ఫేర్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.

## జేఎన్టీయూలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం..

### గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో శుక్రవారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పరిపాలన భవనంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్బంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. గిడుగు వెంకట రామమూర్తి తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడని, గిడుగు రామ్మూర్తి జయంతిని ఆగష్టు 29 ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు, బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారిక భాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు రామమూర్తి అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భాను మూర్తి, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య పి. సుజాత, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య నాగప్రసాద్ నాయుడు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య టి. నారాయణ రెడ్డి, ఆచార్య ఎ.పి. శివ కుమార్, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ శ్రీధర్, పి.ఆర్.ఓ. డాక్టర్ బి. ఓం ప్రకాష్, డాక్టర్ అజిత, మాజీ ఆచార్యులు వి. శంకర్, డి ఆర్ లు, ఏ ఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ నూతన ఎటిఎం మెషిన్ ప్రారంభించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, డి. హీరేహాళ్ నందు నూతన ఎటిఎం మెషిన్ ప్రారంభోత్సవాన్ని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అట్టాసంగా శుక్రవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎస్బిఐ యోనో అప్లికేషన్ ద్వారా యోనోనగదు ఆప్షన్ ఉపయోగించి మొదటి లావాదేవీ ఏటీఎం కార్డులేకుండా నగదు ఉపసంహరణ చేయడం జరిగింది.. ఈ నేపథ్యంలో బ్రాంచి సేవలను కొనియాడుతూ ఎటిఎం కార్డు లేకుండా లావాదేవీలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. అనంతరం బ్యాంకు మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ ఎస్బిఐ యోనో అప్లికేషన్ ఉపయోగాలు మరియు కార్డు లేకుండా లావాదేవిలు ఎలా నిర్వహించుకోవాలో ఖాతాదారులకు తెలియ చేసారు.. కార్యక్రమంలో సింగాడి జగదీష్, సింగాడి మంజునాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆఫీసర్ ఎర్రిస్వామి రెడ్డి, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## అధినేతను కలిసిన అహుడ చైర్మన్ టీసి వరుణ్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నం లో సేనతో సేనాని కార్యక్రమంలో భాగంగా జనసేన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు నాయకులు కార్యకర్తల తో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ అధినేత పవన్ కళ్యాణ్ కలిశారు. అహుడ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వరుణ్ ఈ సందర్భంగా అధినేతకు వివరించారు. వెల్డన్ వరుణ్ జనసేన మార్క్ ఉండే విధంగా అహుడాను అభివృద్ధి చేయాలని అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యానచంద్ దేశానికి హాకీ క్రీడా పోటీల్లో అనేక విజయాలను తెచ్చిపెట్టి ఎన్నో పథకాలను సాధించి గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టారని, ధ్యానచంద్ క్రీడా స్ఫూర్తి కి గుర్తుగా ఆగస్టు 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు హెచ్ ఈశ్వరప్ప, రమాదేవి తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాజేశ్వరి అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది ఏపీ స్కూల్ గేమ్స్ జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు గుర్తింపు ధ్రువపత్రాలను ప్రధానం చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ మేజర్ ధ్యానచంద్ హాకీ క్రీడలో దేశానికి చేసిన సేవలు నిరూపమానమైనవని గుర్తు చేశారు. ఆయన క్రీడా స్ఫూర్తిని, ధ్యానచంద్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థుల చేత క్రీడా పరికరాలు, జాతీయ పతాకాలు, రంగు రంగుల జెండాలతో పట్టణ పురవీధుల వెంబడి క్రీడాకారులచే జాతీయ క్రీడా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు మారుతి ప్రసాద్, రాఘవేంద్ర, మంజునాథ్, ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాలువలో నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీ వినాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అయిన శుక్రవారం శ్రీ వినాయక ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి రామ్ నగర్ హెచ్ ఎల్ సి కాలువలో నిమజ్జనంకు ఏర్పాటు చేశారు. హెచ్ ఎల్ సి కెనాల్ నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రెవెన్యూ అధికారులు మరియు ఫారెస్ట్ అధికారులు సంయుక్తంగా ఈ సందర్భంగా నిమర్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ట్యూబ్ బెలూన్లను రక్షక సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా విఆర్వో పవన్ కుమార్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన సందర్భంగా యువత ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు నిమజ్జనంలో ఎలాంటి తొందరపాటు లేకుండా సజావుగా సాగేందుకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రెవిన్యూ సిబ్బంది గట్టి బంధ వాస్తు నిర్వహిస్తున్నామన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక మతి తప్పి మాట్లాడుతున్నారు




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోండి తలారి రంగయ్య లేకపోతే గ్రామాల్లో తిరగకుండా ప్రజలే అడ్డుకుంటారు. టీడీపీ సీనియర్ నాయకులు టీడీపీ పార్టీని విమర్శించే నైతిక హక్కు కూడా మీకు లేదు, మాజీ తలారి రంగయ్య పనులు చేసే చోట పరిశీలిస్తే పనులు జరుగుతున్నాయా లేదా తెలుస్తుంది. కేవలం రాజకీయంగా తన ఉనికిని కాపాడుకునేందుకే ఇలాంటి చవక బారు మాటలు మాట్లాడుతున్నారని ఇలాంటివి తిరిగి మాట్లాడితే గ్రామాల్లో తిరగకుండా ప్రజలే తగిన బుద్ధి చెప్తారని రంగయ్యకు ఘాటు విమర్శలు చేసిన టిడిపి సీనియర్ నాయకులు, శుక్రవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కార్యాలయం ప్రజావేదికలో టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు ధనుంజయ, పాలబండ్ల శ్రీరాములు, శివన్న, గోళ్ళ వెంకటేషులు, టీఆర్ తిప్పేస్వామి, శర్మస్ వలి, మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, దండా వెంకటేషులు, రామరాజు, డిష్ మురళి పాల్గొన్నారు.

## ఆదిగానిపల్లిలో పెద్దమ్మ దేవాలయాలకు కలశస్థాపన



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల పరిధిలోని అదిగానీపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ అవ్వ దేవాలయమునకు శుక్రవారం కలశ స్థాపన పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ అవ్వ దేవాలయమునకు నాయకుడు వైసీపీ నాయకుడు గోపాల్ శుక్రవారం కలిశాన్ని తలపై ఉంచుకొని ఊరేగించి కలస స్థాపన చేసి తన మ్రొక్కును తీర్చుకున్నారు. ఉదయాన్నే గంగపూజ వివిధ అభిషేకాలు ఆకు పూజ ప్రసాదము వినియోగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యూత్ అధ్యక్షుడు మణికంఠ, నాగేష్, చిన్న వెంకటేశులు, వెంకటేశులు, నాగేంద్ర, పోతన్న, శివ, దోణప్ప, గ్రామ పెద్దలు విరూపాక్ష ఎల్లప్ప పూజారి శివన్న, పెద్ద ఆంజనేయ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో లడ్డు వేలం

### రూ.75,001 ధర పలికిన లడ్డు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలములోని వినాయక పండుగ చివరి రోజు శుక్రవారం శ్రీ విఘ్నేశ్వర ఆలయం నందు వినాయకుని లడ్డు వేలం వేయడం జరిగింది. స్థానిక శ్రీ విఘ్నేశ్వర దేవస్థానంలో వినాయకుని లడ్డు భక్తుల నడుమ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పోటీ పోటీన వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన పద్మా గోవిందరాజులు భార్య అలివేలమ్మ వినాయక లడ్డు వేలంలో రూ.75,001లకు వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి సాల్వతో సన్మానించి పూలమాల వేసి వారి తలమీద లడ్డును ఉంచుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా వారి ఇంటికి చేరుకోవడం జరిగింది. స్వామివారి లడ్డును వేలంపాటలో దక్కించుకుంటే వారికి సంవత్సరం అంతా మంచి జరుగుతుందని గణపతి మీద నమ్మకముతో వారు వేలంపాటలో పాడడం జరిగిందని తెలిపారు.


(తాజా కథనం-1)

## ప్రభుత్వ జీవోలు, ఆదేశాలు ధిక్కారం

- ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు ఆధారాలతో ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం?
- బదిలీలు, పదోన్నతులతో ఒకేచోట పాతుకుపోయేందుకు పన్నాగాలు
- టచ్ చేస్తే సగానికి పైగా ఆ ఉద్యోగులు నేరగాళ్లు, నకిలీగాళ్లే
- జిల్లా పరిషత్ కు సంబంధం లేదంటున్న డిప్యూటీ సీఈవో


కాలం చెల్లిన యూనియన్‌కు విష భీజాలు


# జడ్పీలో బోగస్ బరితెగింపు!




2020లో మేజర్ న్యూస్ నేటి దినపత్రికలో వచ్చిన కథనాలు





From
The Special Chief Secretary to Govt., (Ser& HRM),
General Administration Department,
A.P. Secretariat, Velagapudi.

To
The General Secretary, Andhra Pradesh Secretariat Association.
And
The President and General Secretary,

1. The A.P.N.G.G.Os Association,
2. The State Teachers Union, A.P.,
3. The A.P.Progressive Recognized Teachers Union(Regd.No.197/2018)
4. The A.P. United Teaches Federation,
5. The A.P. Teachers Federation (Regd.No.1938),
6. The A. P. Revenue Services Association,
7. The A.P. Govt. Employees Association,
8. The A.P. Upadyaa Sangam,
9. The All A.P. Govt. Vehicles Drivers Central Association,
10. The All Andhra Pradesh Government Class IV Employees Central Association (President: Sri N. Chandra Sekhar)
11. The All Andhra Pradesh Government Class IV Employees Central Association (President: Sri S. Malleswara Rao).
12. The A.P. Cooperative Service Association,
13. The A.P. State Government Retired Employees Association (Special Invitee)
14. The State Government Pensioners Association Andhra Pradesh (Special Invitee).

Sir,

Sub: Services Welfare – Meetings – Andhra Pradesh Civil Services Joint Staff Council (State Level) meeting to be held on 20-08-20[illegible] at 3.00 P.M. at Conference Hall, 1st Floor, 5th Block, A.P. Secretariat - Staff-side- Members – Intimation - Regarding.

*****

I am directed to inform that the meeting of the Andhra Pradesh Civil Services Joint Staff Council (State Level) is scheduled be held under the Chairmanship of the Chief Secretary to Government and Chairman of the Council on 20.08.2024 at 3.00 P.M. at Conference Hall, 1st Floor, 5th Block, A.P. Secretariat to discuss the status of action taken reports (ATRs) on issues/demands raised by the Recognised Service Associations.

I, therefore request you to make it convenient to attend the said meeting.

The Service Associations are requested to note that the State President and the General Secretary of each Service Association only should attend said meeting. The General Secretary only should attend the meeting from the Andhra Pradesh Secretariat Association.

Yours faithfully
for Special Chief Secretary to Govt.(Ser& HRM)

**ఈనెల 14 ప్రభుత్వం నిర్వహించిన రికగ్నైజ్డ్ అసోసియేషన్ల సమావేశపు లిస్ట్ లో కనిపించనీ ఆ బోగస్ అసోసియేషన్.**

**దోచుకుని దాచుకోండని దొంగలకు తాళం ఇవ్వడం అంటే బహుశా ఇదేనేమో. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్‌లోని కొందరు రెడ్లు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన కొందరు ఉద్యోగులు లేని అసోసియేషన్‌ను ఉన్నట్లుగా మళ్లీ మళ్లీ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను, జిల్లా పరిషత్ ఉన్నత అధికార పాలకులను నమ్మించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేని ఓ అసోసియేషన్‌ను జిల్లా పరిషత్‌లోని నకిలీ సర్టిఫికెట్, నేర చరిత్ర కలిగిన ఉద్యోగులు మండలాల్లో పర్యటిస్తూ పలువురు ఉద్యోగులను నమ్మించి సభ్యత్వాలను చేయిస్తూ ఉండడం విశేషం.**

రోసా రూల్స్ బైలాకి విరుద్ధంగా పంచాయతీరాజ్ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా పరిషత్ ఉమ్మడి అనంతపురం. రోసా రూల్స్ 2021 నీ అధికమించి బిఎన్ఎస్ 2023 సెక్షన్ల ప్రకారం వారి బైలాకు విరుద్ధంగా చట్ట విరుద్ధ ఎన్నికలు, కార్యకలాపాలతో అది కూడా విధి నిర్వహణ సమయంలో ముందుకు వెళ్లడం నేరపూరితం. ఆ ఉద్యోగులు చెబుతున్న ఆ అసోసియేషన్ రెన్యువల్, రెగ్యులర్ లేకుండా వారి వ్యక్తిగత స్వార్థం కోసం పలువురి నిజాయితీ ఉద్యోగుల ప్రయోజనాలు, హక్కులను కాల రాస్తున్నారని కొందరు ఉద్యోగులు ఏకంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలకు ఫిర్యాదులు కూడా చేశారని తెలిసింది. ఓ ఉద్యోగి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రేషన్ నంబర్లు ఇలా... మంచి చేయాలనే తలంపుతో ఆర్టిఐ యాక్ట్ 2005 చాప్టర్ 6 సెక్షన్ 21 మేరకు బాధ్యత గల ఓ భారతీయ పౌరుడిగా, ఓ ప్రభుత్వ ఉద్యోగిగా మంచి కోసం పలువురు ప్రభుత్వ ఉద్యోగులు వక్రమార్గంలో పోతున్న వారిని సక్రమ మార్గంలోకి నడిపించాలనే తలంపుతో ఈ బోగస్ అసోసియేషన్ కు సంబంధించిన పక్క ఆధారాలను లిఖితపూర్వక ఫిర్యాదుతో 28-08-2025న రిజిస్టర్ పోస్ట్ చేసినట్లు తెలిసింది. ఆ రిజిస్ట్రేషన్ నంబర్లు వరుసగా ఇలా... రీజనల్ విజిలెన్స్ ఆఫీస్ అనంతపురం 695308379, అనంతపురం కలెక్టర్ 6953 08643, అనంతపురం ఎస్పీ 695308630, సత్య సాయి జిల్లా కలెక్టర్ 695308612, సత్యసాయి జిల్లా ఎస్పీ 695308626కు పోస్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా పరిషత్ ఉమ్మడి అనంతపురం పక్కా బోగస్ అని ఆధారాలతో కూడిన కీలక సమాచారాన్ని అందులో పొందపరచాడని తెలిసింది. అయితే గతంలో ఈ బోగస్ అసోసియేషన్ ను కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులు నిర్వహించి స్వలాభం పొందారని, అయితే వారిని అప్పట్లో అదే పరిషత్ లో పనిచేసే కమ్మ సామాజిక వర్గం ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించిన విషయం అందరికీ విధితమే. అయితే అప్పుడు ఎవరైతే వ్యతిరేకించారో, వారు వీరు కలిసి మళ్లీ అదే బోగస్ యూనియన్‌ను వారి వారి స్వప్రయోజనం కోసం తెరపైకి తేవడాన్ని పలువురు నిజాయితీ ఉద్యోగులు తప్పుపడుతున్నారు. నకిలీ గాళ్లు నేరగాళ్లు బోగస్ అసోసియేషన్లో కీలకంగా? జిల్లా పరిషత్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొనీ కర్ణాటక నకిలీ సర్టిఫికెట్లు, ఇంటర్మీడియట్ బోగస్ సర్టిఫికెట్, మహిళా ఐఏఎస్ అధికారులను ఫోన్ కాల్స్ సంభాషణలో అవమానించి జైలు చుట్టూ తిరుగుతున్న ఉద్యోగులు, ఆదాయానికి మించిన అక్రమాసులు కలిగిన ఉద్యోగులు ఇలా వారు వీరు కాకుండా ఈ బోగస్ అసోసియేషన్‌లో చాలామంది వారి స్వప్రయోజనం కోసం మళ్లీ ఈ అసోసియేషన్ ను తెరపైకి తెచ్చి పదోన్నతులతో బదిలీల్లో మినహాయింపు పొంది ఒకే చోటే తిష్ట వేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నారని పక్కా విశ్వసనీయ సమాచారం. ఆ వివరాలన్నింటినీ, ఆయా అసోసియేషన్‌ను అడ్డంపెట్టి ఆ ఉద్యోగులు చేసిన నీచ పనులను మరో కథనంలో "మేజర్ న్యూస్" వివరించే ప్రయత్నం చేస్తుంది.

## పెన్నహోబిలం కార్యనిర్వహణాధికారి కార్యాలయం ఖాళీ






**తరచు చోటు చేసుకున్న అవినీతి ఆర్థిక అరాచకాలపై భక్తుల కన్నెర్ర**

**రెండు నెలల దీర్ఘకాలిక సెలవు పై వెళ్లిన ఈవో**

**క్రమశిక్షణ చర్యల్లో భాగంగా గతంలో బదిలీపై వెళ్లిన నలుగురు గుమస్తాలు**

**ఆదాయాన్ని సమకూర్చే వనరుల వేలాలను గాలికి వదిలేశారన్న విమర్శలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నోబులేసుడు, లక్ష్మీ వల్లభుడు కొలువైన పుణ్యక్షేత్రం పెన్నహోబిలం దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కార్యాలయం శుక్రవారం ఖాళీగా దర్శనమిచ్చింది. గతంలో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా నలుగురు సిబ్బంది మరోచోటికి బదిలీ కావడం, తాజాగా దేవాలయ కార్యనిర్వహణ అధికారి రెండు నెలల పాటు దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడం అందరిలో విస్మయాన్ని కలిగిస్తోంది. నిన్నటి రోజు ( శుక్రవారం ) ఆలయానికి ఆదాయాన్ని సమకూర్చ వనరులకు బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉంది. ఆలయ ఈవో 2025 ఆగస్టు 28 నుంచి రెండు నెలల పాటు దీర్ఘకాలిక సెలవు పై వెళ్లిపోవడంతో బహిరంగ వేలం నిర్వహణ కష్టతరంగా మారింది. వేలం జరిపేందుకు దేవదాయశాఖ అధికారులు కరువయ్యారని, వేలాలు తరచు వాయిదా వేయడం ఏమిటని, వేలాలు తిరిగి ఎప్పుడు జరుపుతారో కనీస సమాచారం ఇచ్చే కనీస సిబ్బంది లేకుండా కార్యాలయాన్ని మూసేస్తే ఎలాగని భక్తులు వాపోతున్నారు. ధర్మకర్తల మండలి దరఖాస్తుల స్వీకరణకు నేటితో గడువు ముగియడంతో ఆసక్తి ఉన్న ఆశావహుల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా పూర్తిస్థాయి దరఖాస్తుల స్వీకరణ కూడా జరగలేదన్నది ప్రస్తుత సమాచారం. తరచు పెన్నోబులేసుని దేవాలయంలో అవినీతి, ఆర్థికరాచకాలు చోటు చేసుకోవడంతో భక్తులు మండి పడుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో హుండీలో బంగారం మాయం కావడంతో తమ ఇలవేల్పు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి భక్తులు ముడుపులు, కానుకలు సమర్పించాలంటేనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏడాది క్రితం వేలం నిర్వహించిన కలగలుపు బియ్యం పక్కదారి పట్టడం, నెల రోజులపాటు జరిగిన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో స్వామి లడ్డు ప్రసాదం అనాధికారికంగా, అడ్డదారుల్లో అమ్మిన ఆలయ సిబ్బంది మొత్తం సొమ్మును తమ జేబుల్లో నింపుకున్నా దేవదాయ శాఖ అధికారులు కనీసం ప్రశ్నించకపోవడంపై భక్తుల్లో పలు అనుమానాలు, విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీటన్నిటిపై దేవదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణ విచారణ జరిపి, గతంలో జరిగిన అవినీతి ఆర్థిక అరాచకాలను నిగ్గుతెల్చి, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



## వైభవంగా గణనాధుల నిమజ్జనం

### ఊరేగింపులతో కిటకిట లాడిన ప్రధాన రహదారులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలో మూడురోజుల పాటు కొలువు దీరిన బొజ్జగణపయ్యలను కొన్ని ఏరియాల వినాయక కమిటీల సభ్యులు శుక్రవారం సాయంత్రం నిమజ్జనానికి తరలించారు. డప్పులు, వాయద్యాలు, బాణసంచాలతో పట్టణంలోని తేరువీధి, అజీజియా టాకీస్, బళ్లారి రోడ్డు, కోతిగుట్ట, కణేకల్లు రోడ్డు, ఓబుళాచారి రోడ్డులోని విగ్రహాల కొన్నింటిని తరలించి ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో ఉంచిన లడ్డుప్రసాదాలను వేలం వేశారు. అనంతరం అంగరంగ వైభవంగా యువత ద్యాన్సులు, చిందుల నడుమ సంబరాలతో నిమజ్జనానికి తరలించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా గణనాధులను తిలకించడానికి ప్రజలు ప్రధాన రహదారుల్లోకి చేరుకోవడంతో రోడ్లు కిటకిటలాడాయి. మిగిలిన విగ్రహాలు 5వ రోజు ఆదివారం నిమజ్జనం చేయనున్నట్లు ఆయా వినాయకభక్తమండలి సభ్యులు తెలిపారు. పట్టణంలో కొలువు దీరిన సుమారు 25కు పైగా విగ్రహాలను పట్టణం సమీపంలోని నాన్ చెరువులో మూడవరోజు నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ మాంత్రికుడు

## – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, మేజర్ న్యూస్: భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయమైన పేరు మేజర్ ధ్యానంద్ అని,ఆయనను ప్రపంచం మొత్తం "హాకీ మాంత్రికుడు" (విజార్డ్ ఆఫ్ హాకీ) అని గౌరవం గా పిలుస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మేజర్ ధ్యానంద్ జయంతిని పురస్కరించుకుని నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయమైన పేరు మేజర్ ధ్యానంద్ అన్నారు.తన అద్భుతమైన ఆటతీరు, మైదానంలో చూపిన ప్రతిభతో హాకీ ఆటకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానుభావుడని అన్నారు. తొలుత జ్యోతిప్రజ్వలన గావించి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా నుండి రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు జ్ఞాపికలను అందచేశారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం లో వ్యాయామ శాఖ విభాగంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఎస్ మక్బూల్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ క్రీడా జీవితాన్ని గురించి తెలియజేశారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో క్రీడలను ఒక భాగంగా ఎంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరసింహులు జిల్లా నైపుణ్య అధికారి హరికృష్ణ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ ఎన్ రవికుమార్ డాక్టర్ వి రాజ్ మహమ్మద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఇన్ చార్జ్ డాక్టర్ జి ఓబిలేసు దస్తగిరి ఆనంద్ భారతి శంకర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన డాక్టర్ బత్తల హరిప్రసాద్



కదిరి టౌన్, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని చెన్నై నందు వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపా ధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ కలవడం జరిగింది. మాజీ సీఎం సోదరుడు సునీల్ కుమార్ రెడ్డి వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరుకాగా ఆ వేడుకలు బత్తల హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సిరాజ్ భాష సైతం పాల్గొన్నారు.

# శింగనమల టిడిపిలో కాక రేపుతున్న పంచాయతీ

## – ఎంపీడీవో కార్యాలయం ముందు తమ్ముళ్ల నిరసన



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్న మాటే కానీ... నిత్యం ఏదో ఒక వివాదం.వివాదంతో అందరి దృష్టి బుక్కరాయసముద్రం వైపు పడేలా పరిస్థితిలు చేస్తున్నాయి.వివరాల్లోకెళితే గత నెల రోజుల క్రితం బుక్కరాయసముద్రం ఫీల్డ్ అసిస్టెంట్ విషయంలో అంతా గందరగోళానికి గురై రోడ్డు ఎక్కారు తెలుగు తమ్ముళ్లు.... అదే విషయంపై మరోసారి వివాదం... గతంలో పనిచేస్తున్న ఐదు మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించినట్లు తొలగిస్తూ... అందులోని ఒక్కరికి ప్రాధాన్యత కల్పిస్తూ ఎంపీ, ఎమ్మెల్యే వర్గానికి చెందిన వారిని నియమించిన ఉత్తర్వులు తెలుసుకున్న... స్థానిక తమ్ముళ్లు ఆగ్రహంతో ఊగిపోయారు. ఎంపీడీవో కార్యాలయం ముందు పార్టీ జెండాలతో నిరసన తెలుపుతూ.. అధికారులు కొత్తగా ఉత్తర్వులు ఇచ్చినటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించినట్లు ఉత్తర్వులు ఇచ్చేంతవరకు కదిలే ప్రసక్తే లేదని.. కూర్చున్నారు. ఇంతలో టిడిపి కార్యకర్త పవన్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని కార్యాలయ ఆవరణలో భయానక వాతావరణం నెలకొంది. ఇంతలో అక్కడే ఉన్న తెలుగు తమ్ముళ్లు... పోలీసులు.. ఒంటిపై నీళు పోసి సమస్య కాస్త సద్దుమనిపించేలా చేశారు. కొత్తగానే నియమించిన ఫీల్డ్ అసిస్టెంట్ ఉత్తర్వులు నిలిపివేయాలని సంబంధిత జిల్లా అధికారి రెండు రోజుల్లో చర్యలు తీసుకుని ఉత్తర్వులని నిలిపివేస్తామని హామీ ఇవ్వడంతో తెలుగు తమ్ముళ్లు శాంతించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్, మాజీ సర్పంచులు నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, కేశన్న, మాజీ ఎంపీటీసీ చెరుకూరి నారాయణస్వామి, డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెయింట్ పాఠశాలలో ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులోని పిల్లిగుండ్ల కాలనీలో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో తెలుగు భాషా, క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాస్టర్ చార్లెస్ హాజరై మాట్లాడుతూ తెలుగు భాషకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందన్నారు. తెలుగు బాషా పితామహుడు గిడుగు రామమూర్తి సామాన్య ప్రజలకు సరళమైన పద్ధతిలో తెలుగు భాషను తీసుకువచ్చారని కొనియాడారు. క్రీడల వల్ల మానసిక శరీర దృఢత్వ సాధ్యమని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వ మేరి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదం గురించి విద్యార్థులకు వివరించారు. గిడుగు రామమూర్తి పంతులు జీవిత విశేషాలను, గొప్పతనాన్ని వివరించారు. ద్యాన్‌చాంద్ జయంతిని రోజును పురస్కరించుకుని



క్రీడా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహిం చారు. అనంతరం విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. విద్యార్థులు నిర్వహించిన నాటక, నృత్య వేషాలతో ప్రతి ఒక్కరిని ఆలరించాయి. తెలుగు ఉపాధ్యాయులు గాయత్రి, లక్ష్మీకాంత, ఆమల, పిఈటి రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన రైతుబిడ్డ రాజశేఖర్

## – స్కూల్ అసి స్టెంట్ ఇంగ్లీష్‌లో జిల్లా 5వ ర్యాంక్

## – రాజశేఖర్ ను అభినందిస్తున్న గ్రామస్తులు



కదిరి రూరల్, మేజర్ న్యూస్:పేదింటి పిల్లలు ప్రభు త్వ ఉద్యోగాలే లక్ష్యం గా పట్టుదలతో చది వారు. ఉద్యోగాలు సాధించి కుటుంబానికి అండగా నిలవాలని భావించారు. లక్ష్యం దిశగా ముందుకు సాగి ఉద్యోగాలు సాధించి తల్లి దండ్రుల కళ్ళల్లో ఆనందం నింపారు. డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటి అందరికీ ఆదర్శంగా నిలిచారు. కదిరి రూరల్ మండ లం వీరేపల్లి పేట గ్రామానికి చెందిన రైతు కృష్ణయ్య వ్యవ సాయ పనులు చేసు కుంటూ కుమారులను కష్టపడి చదివించాడు. కృష్ణయ్య రెండవ కుమారుడు రాజశేఖర్ డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటాడు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఫలితాలలో జిల్లా ఐదవ ర్యాంకు సాధించాడు. 82.5 మార్కులు సాధించి ఓపెన్ క్యాటగిరి లోనే పోస్ట్ పొందారు. అదేవిధంగా రాజశేఖర్ టి జి టి ఉద్యోగం కూడా సాధించాడు. క్రమం తప్పకుండా చదువుతూ తల్లి దండ్రుల కష్టాన్ని గుర్తించుకొని అను కున్న లక్ష్యానికి చేరుకు న్నారు. కృష్ణయ్య పెద్ద కుమారుడు భాస్కర్ కూడా 2014 డీఎస్సీలో జిల్లా రెండో ర్యాంకు సాధించి ఇంగ్లీష్ ఉపాధ్యా యుడుగా ఎంపిక య్యాడు. ఇద్దరు కుమారులు ప్రభుత్వ కొలువులు సాధించ డంతో తల్లిదండ్రులు ఆనందంతో ఉప్పొం గిపోయారు. జిల్లా 5వ ర్యాంకు సాధించిన రాజశేఖర్ ను గ్రామస్తులు బంధు వులు అభినందిం చారు. తల్లిదండ్రుల కష్టంతోనే చదువుకు న్నానని మా సోద రుడు భాస్కర్ ప్రోత్సా హం సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగల గానని, ఉపాధ్యాయుడుగా పేద పిల్లలకు మంచి విద్యను అం దించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తానని రాజశేఖర్ తెలిపారు.

# భాష్యం పాఠశాలలో ఒలంపస్ క్రీడలు ప్రారంభం



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో గల భాష్యం పాఠశాలలో భాష్యం ఒలంపస్ క్రీడలను క్రికెటర్ వసంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. క్రీడా దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఈ దినోత్సవం దేశంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడలు, విన్యాసాలు, పోటీలతో నిర్వహించబడుతుంది. భాష్యం పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమాలలో పాల్గొని క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడి.పల్లిలో ఘనంగా జాతీయ తెలుగు భాష,జాతీయ క్రీడోత్సవ వేడుకలు..



మడకశిర రూరల్ న్యూస్: మడకశిర మండలం టీడీ,పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భూతన్న ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా..గిడుగు వెంకటరామమూర్తి పంతులు మరియు లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,కె భూతన్న మాట్లాడుతూ.. వాడుక భాష అనే విలక్షణ అంశాన్ని ప్రతిపాదన పెట్టి దాని వ్యాప్తి కోసం,సఫలత కోసం,వ్యవహారిక భాషా ఉద్యమాన్ని నడిపి తన జీవితాన్ని ఫణంగా పెట్టిన గొప్ప సంఘసంస్కర్త, తెలుగుభాష,సాహిత్య వైతాళికులలో ఒకరు, సవర భాష లిపికర్తగా, భాషా శాస్త్రవేత్తగా గిడుగు చరిత్ర కెక్కారు.కనుక ఆయన స్ఫూర్తితో అమ్మ భాష పరిరక్షణకు నడుం బిగిద్దాం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం జాతి ఆయనకిచ్చే నిస్వార్థ దేశభక్తికి ప్రతీకని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిపి, రవీంద్ర,జి,రామకృష్ణకె. రఘునాథ్ రావు, పరమేశ్వర్,సరిత,చైతన్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :విశిష్ట తెలుగు కవి గిడుగు రామమూర్తి పంతుల జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత గిడుగు రామమూర్తి చిత్రపటానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు బాషను సాధారణ ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యేలా గిడుగు రామమూర్తి కీలకపాత్ర పోషించారన్నారు. అమృతమైన, ఆరాధ్యమైన, ఇతిబాధలు లేకుండా ఉత్తమ మార్గాలలో ఏకకాలంలో ఐక్యమత్యంతో ఒదిగి, ఒర్పుతో ఔన్నత్యాన్ని ప్రసాదించి, అందరికి ఆహ్లాదకరమైన జీవితాన్ని అందించే భాష తెలుగు అన్నారు. ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు పదంలోనే ఎంతో మాదుర్యం ఉందని, తేనెలొలుకు భాష మన తెలుగు బాష అన్నారు. తెలుగు శాఖాధిపతులు డా.ఈ.మురళీధర్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి



ఆధునిక తెలుగు బాషాకు పునాదులు వేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీనాథ్, తెలుగు శాఖ అధ్యాపకులు జె.రాకేష్, సంస్కృత ఉపన్యాసకులు డా.అదెప్ప, హిందీ శాఖ ఉపన్యాసకులు డా.టి.శ్రీనివాసులు, పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అందచేశారు.

# పరిటాల రవీంద్రకు మరణం లేదు..

**ఆయన ప్రతి గుండెలో బ్రతికే ఉన్నారు..**
**పరిటాల రవికి దేవుడు ఇచ్చిన తండ్రి ఎన్టీఆర్..**
**పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..**
**రామగిరిలో పరిటాల రవీంద్ర, ఎన్టీఆర్ క్యాంస్య విగ్రహాల ఆవిష్కరణ..**
**పరిటాల రవి ఆశయాల్ని శ్రీరామ్, సిద్ధార్థ ముందుకు తీసుకెళ్తున్నారు.. సునీత**





**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల రవీంద్రకు మరణం లేదని.. ఆయన ప్రతి అభిమాని గుండె చప్పుడులో బ్రతికే ఉన్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ పండుగ వాతావరణలో జరిగింది. రాప్తాడు నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది అభిమానుల మధ్య ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రుల సహకారంతో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి వెయ్యి యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. ఎం.ఎస్.రామయ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు తొమ్మిది వందల ఎనభై మందికి ఇక్కడ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి.. మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కాంస్య విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భారీగా తరలివచ్చిన అభిమాన జనసందోహం నడుమ విగ్రహాల్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర విగ్రహాన్ని మా సొంత మండల కేంద్రంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసిన ప్రతి అభిమానికి మా కుటుంబం తరుపున కృతజ్ఞతలు చెబుతున్నట్టు చెప్పారు. శనివారం రోజు పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతోందని.. ఈ కార్యక్రమం కోసం ముందుకొచ్చిన మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ కట్టె కాలే వరకు తెలుగుదేశం పార్టీలో సైనికుల్లా పని చేస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆశయాల కోసం నిలబడుతామని శ్రీరామ్ తెలిపారు.

## విజయనగర శాసనంలో
# అద్భుతమైన తెలుగు విశ్లేషణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పరిధిలోని మేరెడ్డిపల్లి పొలాల్లోని ప్రాచీన శాసనంలో అద్భుతమైన తెలుగు భాష వచనములో ఉందని చరిత్రకారుడు మైనాస్వామి విశ్లేషించారు. ఆగస్టు 29 తెలుగు భాష దినోత్సవం సందర్భంగా చరిత్రకారుడు కొందరు ఉపాధ్యాయులతో కలిసి అద్భుతమైన శాసనంలోని అంశాలను చదివి వినిపించారు. హరిహర రాయల కుమారుడైన రెండో బుక్కరాయలు సామాన్య శకం 1388లో మేరెడ్డిపల్లి గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం చెరువును తవ్వించడం చిత్రావతి నది నీటిని కాలువ ద్వారా చెరువుకు మళ్లించడం వంటి విషయాలను అద్భుతమైన తెలుగులో రాయడం జరిగింది. 138నాటికి తెలుగు భాష చందోబద్ధమైన పద్యాల రూపంలో,గ్రాంథికంలో ఉండేది కానీ మేరెడ్డిపల్లి దశమంద శాసనంలోని వచనం ఎంతో సరళంగా ఉండడమే గాక అక్షరాలు గుండ్రంగా అందంగా వరుసలు వరుసగా ఉన్నాయి. శాసనంలో వాడిన పదాలను బట్టి విజయనగర సామ్రాజ్యంలోని పెనుకొండ సీమలో తెలుగు భాష తేనె వంటి మధురంగా ఉండేదని అందుకు మేరెడ్డిపల్లి శాసనం సజీవ సాక్ష్యం అని వివరించారు. రాజులు కార్య కర్తల పేరు తర్వాత గారు అని అచ్చ తెలుగులో సంబోధించడం తెలుగు భాష అభివృద్ధికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు. అంతటి గొప్ప తెలుగు భాషను రాసిన కర్త పేరు శాసనంలో లేకపోవడం గమనించవచ్చు. శాసన కాలం శక వర్షం 1309 ప్రభావ సంవత్సరం మాఘశుద్ధ 15 గురువారం.(ఇంగ్లీష్ తేదీ సామాన్య శకం 1388 జనవరి 23). ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నాగేంద్ర, పరిశోధకులు శ్రీ చరణ్ నాగభూషణ ఆంజనేయులు తదితరులు శాసనాన్ని పరిశీలించిన వారిలో ఉన్నారు.పొలాల్లోని శాసనాన్ని మ్యూజియంకు తరలించాలని మైనా స్వామి విజ్ఞప్తి చేశారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించండి

**- జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆకస్మికంగా ధర్మవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ రికార్డులను వారు పరిశీలించారు. తదుపరి ఆసుపత్రిలోని వివిధ వార్డులను, వార్డులలో వైద్య చికిత్సలు పొందుతున్న రోగులను వారు నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్, రికార్డుల నిర్వహణ, శుభ్రత, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కౌంటర్ ను తనిఖీ చేసి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు

పేద ప్రజల ఆరోగ్యం చాలా కీలకమని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. శుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు. అనంతరం



ఆసుపత్రిలో 100 పడకల సదుపాయం ఉన్నప్పటికి ఓ.పి. విభాగం మరింత విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి మేము సైతం అంటూ మహిళలు..



**రామగిరి మేజర్ న్యూస్** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మెగా రక్తదాన శిబిరానికి మేము సైతం అంటూ రాప్తాడు నియోజకవర్గం లోని కనగానపల్లి మండల మహిళలు స్రవంతి అరుణ రక్తదాన శిబిరానికి మేము సైతం అంటూ ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేశారు. తమ అభిమాన నాయకుడు జయంతికి మేము ఇచ్చే నివాళులు ఇవేనని వారు ఈ సందర్భంగా తెలిపారు. వారిని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ కుటుంబ సభ్యులు అందరూ వారి అభిమానానికి సంతోషించి అభినందించారు. ఈ కార్యక్రమానికి కనగానిపల్లి మండలం సీనియర్ నాయకులు ద్వారా మెమొరాండం అందుకున్నారు .

## ధర్మవరం కరాటే క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ చేతన్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ధర్మవరం కరాటే క్రీడాకారులను అభినందించడం జరిగిందని కరాటే జూడో కోచ్ ఇనాయత్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా పుట్టపర్తిలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిందని, ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటు జిల్లా క్రీడల డి.ఎస్.డి.ఓ ప్రభు హాజరు కావడం జరిగింది అన్నారు. కరాటే ప్రదర్శన చూసిన అనంతరం వీరి చేతులు మీదుగా సర్టిఫికెట్లను జాతీయ మెడల్స్ ను అందజేశారు. అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల పట్ల కూడా చక్కటి శ్రద్ధను కనపరచాలని, కరాటే వల్ల చక్కటి ఆరోగ్యం కూడా లభిస్తుందని తెలిపారు. కరాటే అనేది ఒక వ్యాయామం లాంటిదని తెలిపారు. జాతీయస్థాయి సర్టిఫికెట్స్ వలన క్రీడా కోటాలు మూడు శాతం రిజర్వేషన్ ఉండటం వల్ల విద్యార్థులకు మరెన్నో విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. తదుపరి కోచ్ వినాయక భాషను కూడా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అభినందించారు.

## ఘనంగా తెలుగుభాష దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని రుషి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన, పాటలు, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి సి ఏ ఓ రవీంద్ర చేతుల మీదుగా హెడ్మాస్టర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జనాలు శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. యువత బోలో గణేష్ మహారాజ్ కీ జై, బైబై వినాయక అంటూ ఉత్సాహంగా వినాయక విగ్రహాలకు పూజలు చేసి ట్రాక్టర్లపై ఊరేగింపు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. దగ్గరలోని చెరువు వద్దకు వెళ్లి గణనాథుడికి నిమజ్జనం చేశారు.

## ప్రజాభిమానమే మాకు కొండంత అండ...

**- పరిటాల సునీత ,పరిటాల శ్రీరామ్**
**-మీ అభిమానానికి మేము ఎప్పుడు రుణపడి ఉంటాము..**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రజా అభిమానమే మాకు కొండంత బలమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం నందమూరి తారక రామారావు స్వర్గీయ పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఆవిష్కరణతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనేకమంది రక్తదానాన్ని చేసి పరిటాల రవీంద్ర పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల అభిమానానికి పరిటాల కుటుంబం ఎప్పుడూ రుణపడి ఉంటుందని, మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పరిటాల అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## జోరుగా హుషారుగా గణనాయకుని నిమజ్జనం..



**రామగిరి మేజర్ న్యూస్:** తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ వినాయక చవితి. గత మూడు రోజుల నుంచి వినాయక మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి పిల్లలు పెద్దలు సంతోషంగా వినాయక చవితిని నిర్వహించుకున్నారు. శుక్రవారం గణనాథుని భక్తిశ్రద్ధలతో నిమజ్జనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానాన్ని నిర్వహించి పిల్లలు పెద్దలు, కేరింతలతో గణనాథుని నిమజ్జనం గావించారు.

## పాంచజన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం అత్యం త ఘనంగా జరిపారు. పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు కరెస్పాండెంట్ శ్రీ డి.ఎస్ నందకుమార్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్ర మాన్ని ఆరంభించారు.పాఠశాల అధ్యక్షులు మాట్లాడుతూ"దేశ భాషలందు తెలుగు లెస్స" అనే శ్రీకృష్ణదేవరాయల వాక్యాన్ని గుర్తుచేశారు.మాతృభాష పరిరక్షణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను కొనియాడారుబీ విద్యను ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో నేర్చుకోవడం తప్పనిసరిగా చేయడాన్ని స్వాగతించారు. ఏ ఐ అభివృద్ధి ఉన్నదే అయినా, మాతృభాషలో అ ఆ లు నేర్చుకోవడం కీలకమని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఏ.వో భాస్కర్, సూపరింటెంట్ విజయేంద్ర, ఏ. హెచ్.ఎం శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ పాఠశాలలో ఘనంగా వినాయక నిమజ్జనం



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం ప్రాంతంలోని పూలకుంట లో గల లోటస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా వినాయక నిమజ్జనం గావించారు, పాఠశాల యాజమాన్యం పాఠశాల ఆవరణంలో వినాయకుని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు, మూడవరోజు విద్యార్థులతో కలిసి వినాయకునికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ నిమజ్జనం గావించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నీలకంఠారెడ్డి, ప్రజిత్ రెడ్డి, విజయ, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : గిడుగువెంకట రామ్మూర్తి జయం తిని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ శాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్కూల్ అధినేత మోమిన్ సలీం భాష ముందుగా గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు భాషకు విశేష కృషి గావించిన గిడుగు రామమూర్తి అన్నారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు వాడుక భాష ఉద్యమ పితామ హుడని, ఈయన బహుభాషా. పండితుడని శాస్త్రవేత్త చిత్రకారులు సంఘ సంస్కర్త అని ఆయన అన్నారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా భాష దినోత్సవం గా ప్రకటించడం జరిగిం దని సలీం భాషా పేర్కొన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం



కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధి లోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో శుక్రవారం తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. ఎస్. కిరణ్ మాట్లాడుతూ తేనె కన్నా తియ్యనిది, పాలమీగడలకన్నా స్వచ్ఛమైనది మన తెలుగు భాష అన్నా రు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని, క్రీ.పూ. 400 నుంచి తెలుగు భాష ఉనికిలో ఉందని తెలిపారు. తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయం తినే తెలుగు భాష దినోత్సవంగా జరుపు కుంటున్నామని గుర్తు చేశారు. విశ్వ విఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి రోజున జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపు కుంటున్నామని చెప్పారు. ఇదే సంద ర్భంలో విద్యార్థులు ప్రదర్శించిన తెలుగు గేయాలు, పద్యాలు, నృత్యాలు, క్రీడా పోటీలు అలరిం చాయి. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి మున్సిపాలిటీకి రూ.2 కోట్లు స్పెషల్ గ్రాంట్ మంజూరు



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీకి అభివృద్ధికి స్పెషల్ గ్రాంట్ కింద రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పల్లె సింధూర పెరుకున్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లో త్రాగునీటి సరఫరాకు, రోడ్ల, కాలువల నిర్మాణాలకు, వీధిలైట్లు-పార్కుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక శాఖ నుంచి పుట్టపర్తి మున్సిపాలిటీ నిధులు మంజూరైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టపర్తి పడమర వైపు రహదారి నిర్మాణానికి, శ్రీ సత్యసాయి విమానాశ్రయం నుంచి కమ్మవారిపల్లి సర్కిల్ వరకు, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న రోడ్డు నుంచి బ్రాహ్మణపల్లి,బీడుపల్లి రోడ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వరకు రహదారి నిర్మాణానికి రూ.6కోట్లు డిస్టిక్ మినరల్ ఫండ్ కింద మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ చేతన్ సహకారంతో డిఎంఎఫ్ నిధుల ద్వారా 75 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి తెలిపారు.

# ఉబిచెర్లలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

### - హామీల అమలులో ప్రభుత్వం విఫలం- కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం లో మోసపూరిత పాలన జరుగుతుందని వైయ స్సార్సీపీ మండల కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి ఆరో పించారు. మండల పరిధిలోని కే పూల కుంట ఉబిచెర్ల పంచాయతీలలో శుక్రవారం బాబు షూరిటీ ..మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి, నాయకులు ఇంటింటా తిరుగుతూ గడిచిన సంవత్సర కాల కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన మోసాన్ని ప్రజలకు వివరించారు. మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సిపి ప్రభు త్వంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా నెరవేర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ పేదల పక్షపాతిగా, కుల మత రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాలకు సైతం పథకాలు అందించిన ఘనత మా వైయ స్సార్సీపీకి దక్కు తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని, గడిచిన సంవత్సరం కాలంలో అర్హులైన పింఛను దారుల పింఛన్లు రద్దు చేయడం మోసపూ రిత కూటమి ప్రభుత్వ పాలనకు నిదర్శ నమని ఆరోపించారు. కార్యక్రమం లో సర్పంచ్ యూసఫ్, ఎంపిటిసిలు భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుమియా రఫీ, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గోవింద రెడ్డి, ముల్లా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు అక్బర్, నరసింహా రెడ్డి, రమ ణా రెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి,మైనారిటీ నాయకులు నజీర్, దామా శివారెడ్డి, మహేశ్వర రెడ్డి,మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆది మూర్తి,ఎస్టీ సెల్ కన్వీనర్ బాలేపల్లి తండా సర్పంచ్ హైటెక్ రమణ,యూత్ కన్వీనర్ మన్సూర్, బి. సి. కన్వినర్ హరి, మైనారిటీ కన్వీనర్ ఫయాజ్, వికలాంగుల కన్వీనర్ రవి, నియోజకవర్గం పంచాయతీ రాజ్ కన్వీనర్ అక్బర్, నల్లచెరువు మండల మహిళా మండల అధ్యక్షురాలు గౌరమ్మ, జనరల్ సెక్రటరీ సలీం,ట్రేడ్ యూనియన్ నియోజకవర్గం కన్వీనర్ ఖాదర్ వలి, కార్యదర్శి కృష్ణమూర్తి, రామాంజి, నాగరాజు, విశ్వనాథ, అశ్వర్థ రెడ్డి, హీదాయతుల్లా, వాల్మీకి క్రిష్ట, తాజుద్దీన్, బషీర్. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మా అమ్మ ఆశీస్సులతో మరింత సేవ చేస్తా..

### - సీమంత వేడుకలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ వెల్లడి



**లేపాక్షి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రామామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్ర వారం గర్భిణీ మహి ళల సామూహిక సీమంతాలు వేడుక ఘనంగా నిర్వహించారు.సమాజంలో ఎన్నో ఒడిదులుకులు ఉన్నప్పటికీ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి మాత్రం అహర్నిశలు కంటికి రెప్పలా తన బిడ్డల భవిష్యత్తు బాగుండాలని ఆశి స్తుందని, ప్రస్తుతం ఇక్కడ ఉన్న ప్రతి గర్భవతి గర్భగుడి లోని దేవతని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమ నందన్ పేర్కొన్నారు. శుక్ర వారం ఉదయం లేపా క్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరణం రమామని చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గర్భిణి అక్క చెల్లెమ్మల సీమంత వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట వేద పండి తుల ఆశీర్వాదంతో ప్రారంభమైన కార్యక్రమం ప్రతి గర్భిణీకి కుంకుమ పసుపు చీర సాంప్ర దాయ బద్ధంగా అంద జేశారు. ప్రాథమిక కేంద్రంలో ప్రతివారం వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలు సుమారు 200 మందితో పాటు 50 మంది గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఆశా వర్కర్లకు పసుపు కుంకుమ అంద జేశారు. ఈ వేడుకల్లో ఎంపీటీసీ లలితమ్మ, హిందూపురం మున్సి పల్ చైర్మన్ రమేష్ సతీమణి రాధమ్మ, రమా నందన్ కుటుంబ సభ్యులు వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆలయ చైర్మన్ భగవంతుడు తన తల్లి దండ్రుల ఆశీర్వాదం ఉన్నంతవరకు సేవా కార్య క్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని, భవిష్యత్తులో కూడా లేపాక్షి మండల వ్యాప్తంగా వ్యాప్తంగా తన వంతు సహాయ సహకారాలు అంది స్తానన్నారు. టిడిపి పొలిటికల్ మండల కోఆర్డినేటర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, మాట్లా డుతూ ప్రస్తుత సమాజంలో ఇంతటి సేవా కార్యక్రమాలు అందించడమే కాకుండా గర్భిణీలపట్ల ఇంటి పెద్ద న్నగా సామూహిక సీమంతాలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిరంజీవి సుబ్రహ్మ ణ్యం, వైద్య సిబ్బంది రామా నందన్ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం పట్టణం కిరికెర వద్ద గల ఆర్ జి విద్యాలయంలో తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను, ఔనత్యాన్ని వాడుక భాష కోసం గిడుగు రామమూర్తి పోరాటాన్ని... విద్యార్థులకు వివరించిన విద్యాధికారి గంగప్ప. ఇతర భాషలను నేర్చుకోండి కానీ మాతృభాషను మరిచిపోకండి "మమ్మీ" " డాడీ" వదిలేయండి అమ్మా, నాన్నతో పేర్లతో పిలవండి." ఆంటీ" "అంకుల్" వదిలేయండి "అత్తా" "మామ" పేర్లతో పిలవండి . చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాష కోసం చేసిన కృషి అష్టదిగ్గజ కవులు, ఇతర భాషల కవులు తెలుగు భాష పై చూపిన మమకారాన్ని వర్ణించారు. తెలుగు భాషకు సంబంధించిన శ్రీకృష్ణ దేవరాయ పద్యాన్ని, పాటలను పాడి వినిపించారు. మీడియం ఇంగ్లీష్ అయినను తెలుగు భాషను ఎప్పటికీ మరిచిపోకూడదని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధా , హరి , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం.. కాపర్ వైర్ చోరీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్నికోట గ్రామానికి చెందిన ముద్దుల నర సింహులు వ్యవసాయ బావికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఈనెల 26వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైరు ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు శుక్ర వారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రైతు తెలిపిన వివరాల మేరకు దొన్నికోట సమీపం లోని ఎర్ర చెరువు లో ఉన్న వ్యవసాయ భూమిలో వరి, చెరుకు ఇతర పంటలను సాగు చేస్తున్నట్లు తెలి పారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో పంటలకు నీరు అవసరం లేకపోవడం బోరుబావి వద్దకు వెళ్ల లేదన్నారు. దొంగలు రాత్రి సమయాల్లో విద్యుత్ ట్రాన్స్ఫారానికి ఏర్పాటుచేసిన వైర్లను తొలగించి అందులో ఉన్న వైర్లు ఎత్తుకెళ్లారని తెలిపారు. పోలీస్ అధికారులు విచారణ నిర్వహించి న్యాయం చేయాలని వారు కోరారు.

# నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : ఎస్పీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాల ని పోలీస్ శాఖ పరంగా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వి రత్నా తెలిపారు. పుట్టపర్తి, హిందూపురం ,పెనుగొండ, ధర్మవరం , కదిరి సబ్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విగ్రహాల నిమజ్జన సమయంలో అనుచరించాల్సిన నియమాలు తీసుకోవలసిన జాగ్రత్తల పై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని నిర్వాహకు లకు సూచించారు. జిల్లాలోని అన్ని విగ్రహాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , ప్రాంతాల వారీగా విగ్రహాల వద్ద గస్తీలు చేపడుతున్నారన్నారు.విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రదేశాలు కూడా వివిధ శాఖలతో అధికా రులతో కలిసి గుర్తించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. డిజేల అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఊరేగింపు సమయంలో ఎవరూ కూడా రెచ్చగొట్టే విధంగా వ్యవహరించరాదన్నారు. నిమజ్జనం సమయంలో చిన్నపిల్లలు వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బందోబస్తులో భాగంగా అత్యాధునిక సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తూ ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు, పీస్ కమిటీలు సంయుక్తంగా కృషి చేయాలని ఇప్పటికే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ నియమ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి తెలియజేశామన్నారు. వినాయక ఊరేగింపులో మద్యం సేవించిన వారు ఉండకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిమజ్జన ఊరేగింపు ప్రారంభించి నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సూచించారు.క్రమ పద్ధతిలో విగ్రహాలను తీసుకెళ్లి నిమజ్జనం చేసేందుకు కమిటీ సభ్యులుసహకరించాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అసాంఘిక శక్తులు, అల్లరిమూకలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

నిమజ్జన చేసే ప్రాంతాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేసామన్నారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఏదైనా సహాయం కోసం లేదా సమాచారం కోసం వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ను లేదా 112 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

# రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలి : కలెక్టర్

## – డ్రగ్స్ వద్దు బ్రో: ... జిల్లా ఎస్పీ



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని, ఎన్కొఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతపురం నగరంలో 3 చోట్ల పార్కింగ్ లొకేషన్స్ ని గుర్తించగా, ఎన్ని అవసరమవుతాయో అన్ని గుర్తించాలన్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం లో భాగంగా నిధులు ఉన్నాయని, ఎయిర్ పొల్యూషన్ తగ్గించడానికి ఆ నిధులను ఉపయోగించాలన్నారు. నగరంలో సప్తగిరి సర్కిల్ నుంచి జిజిహెచ్, టవర్ క్లాక్, తదితర రూట్లో చివర వరకు రోడ్డు ఉండాలని, డ్రైనేజీ ఉండాలని, ఇందుకు సంబంధించిన కసరత్తు చేయాలన్నారు. నగరంలో రోడ్లు అన్నీ బాగుండాలని, అన్ని రోడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. నగరంలో పలు సర్కిల్స్ తర్వాత 50 మీటర్ల అనంతరం బస్సు నిలబడేంత స్థలంని రిక్వెస్ట్ స్టాప్ గా మార్కింగ్ ఇవ్వాలని, అన్ని స్టాప్ లలో బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీజీఎస్ అవగాహనలో భాగంగా, ప్రజలకు గంజాయి మరియు డ్రగ్స్ సంబంధిత రెండు ప్రశ్నలు అడుగుతున్నారని, దీన్ని అందరూ అధికారులు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ను పాడుబడిన ప్రదేశాలలో నిరంతర విజువల్ పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని ఆదేశించారు. డ్రగ్స్ నివారణ అనేది ప్రభుత్వం 10 సూత్రాలలో భాగంగా ముఖ్యమైనదిగా తెలియజేయడం జరిగిందని, జిల్లాలో గంజాయిని అరికట్టాలన్నారు. వెల్ఫేర్ హాస్టల్స్, మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలు హాస్టల్స్‌లలో డ్రగ్స్‌కు సంబంధించిన ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని, గంజాయి, మాదకద్రవ్యాలను నివారించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల జిల్లా ఎస్పీ, రవాణాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా గుత్తి – గుంతకల్లు రహదారిలో అవసరమైన చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కర్ వేయాలన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈగల్ వచ్చాక ఎయిర్ఫోర్స్మెంట్ పై ప్రత్యేక దృష్టి పెట్టి చేపడుతున్నామన్నారు. ప్రతి విద్యాసంస్థలో వారానికి ఒకసారి "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి తెలియజేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలుతీసుకోవాలన్నారు.

# నేడు పల్లె ఉమా 7వ వర్ధంతి..

## – భారీగా తరలిరానున్న అభిమానులు

## – ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి, సేవ మూర్తి పల్లె ఉమా 7 వ వర్ధంతినీ శనివారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉమా వర్ధంతి సందర్భంగా రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి సమీపంలోని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పల్లె ఉమా ఘాటు వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పివికెకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, కుటుంబ సభ్యులు ఉదయం 8:30 గంటలకు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచే కాకుండా అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి పల్లె అభిమానులు భారీగా తరలిరానున్నారు. ఉమా వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రసన్నాయన పల్లి వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో భోజన ఏర్పాట్లు, రక్తదాన శిబిరాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు , పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుబ్బారావు , మన్మధేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, వైభవ్ , ఎమ్మెల్యే ముద్దుపాటి లక్ష్మీనారాయణ , పీవీ కేకే డిగ్రీ కళాశాల రమణ , భాషా, కళాశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట



## అర్హులైన వారందరికీ పెన్షన్లు : కలెక్టర్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1 వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1 వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో మొత్తం 36,793 పెన్షన్లలో వికలాంగుల పెన్షన్లు 35,078, హెల్త్ పెన్షన్లు 1,715 ఉన్నాయి. వీటిలో 27,527 పెన్షన్ల పునఃపరిశీలన పూర్తయింది. ఇందులో 7,163 మంది వివిధ కారణాలవల్ల అర్హత కోల్పోయినట్లు తేలిందన్నారు. ఈ అనర్హులైన వారందరికీ ప్రభుత్వం అప్పీల్ చేసుకునే సదుపాయం కల్పించిందని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మునిసిపల్ కమిషనర్ వారి లాగిన్ ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు అప్పీల్ చేసుకోవచ్చునన్నారు. పెన్షన్ పునఃపరిశీలనకు అప్పీల్ చేసిన వారందరికీ సెప్టెంబర్ 1 మరియు 2 తేదీలలో యథాతథంగా పెన్షన్ పంపిణీ చేయబడుతుందని,ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ నెలలో నిర్వహించబడే రీ–అసెస్మెంట్ క్యాంపులలో హాజరై వైద్యులచే 40% లేదా అంతకంటే ఎక్కువ వికలాంగతత్వం ధృవీకరించబడినవారు వికలాంగుల పెన్షన్ పొందుటకు అర్హులుగా పరిగణించబడతారని తెలిపారు.సంబంధిత అధికారులకు రీ–అసెస్మెంట్ కార్యక్రమాలను సమగ్రమైన ప్రణాళికతో అమలు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## పట్టణ సమస్యలను
# పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి**





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశం యొక్క సమాచారాన్ని కౌన్సిలర్లకు అందరికీ మూడు రోజులు ముందుగా ఇచ్చే విధంగా గట్టి చర్యలు చేపట్టాలని, పట్టణ సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు తప్పని సరిగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశమును చైర్పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అజెండాలోని 29 అంశాలను చదివి వినిపించారు. కానీ ఈ అంశాలలో 25వ అంశంలో గుడ్ విల్ పద్ధతిపై చైర్మన్ తో సహ కౌన్సిలర్లు అభ్యంతరాలు చేయడంతో దానిని మాత్రం ఆమోదింప బడ లేకుండా కౌన్సిల్ తీర్మానం చేశారు. మిగిలిన 28 అంశాలకు కౌన్సిల్ తీర్మానం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ ప్రకటించారు. తదుపరి కౌన్సిలర్ అయిన మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, జెసిబి రమణ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, కేతా లోకేష్ తదితరులు మాట్లాడుతూ పార్థసారధి నగర్ లో గత 15 రోజులుగా దుర్వాసనగా కొళాయి ద్వారా నీరు వస్తోందని, అధికారులకు తెలియజేసిన కూడా పట్టించుకోకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. త్వరలోనే దుర్వాసన లేని నీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హిందూ స్మశాన వాటిక తీవ్రంగా అపరిశుభ్రతతో నిండి ఉందని వచ్చే నెలలో పెద్ద పండుగ ఉంది అని, అది ధర్మవరం వాసులకు ఎంతో ముఖ్యమైన పండుగని, వాటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా కరోనాలో మున్సిపల్ కొంతమంది కార్మికులను నియమించిందని, కేవలం 400 రూపాయలకు దినసరి వేతనం వారికి సరిపడదని జీతాలు పెంచాలని తెలిపారు. తదుపరి బండ గుంత పూడ్చేందుకు ఇంతవరకు అధికారులు ఎందుకు చర్యలు చేపట్టలేదని, ప్రమాదాలు జరిగితేనా అధికారుల స్పందన ఉంటుందా అని వారు సూటిగా ప్రశ్నించారు. ప్రమాదాలు జరగకముందే ఈ బండ గుంతను తప్పనిసరిగా పూడ్చివేయాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ ఆఫీస్ కు కట్టే గుట్టలు విషయంలో అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని, అది ఎందుకు అలా జరుగుతుందో మాకు అర్థం కాలేదని, ప్రజలు ఇప్పటికే కట్టలేని స్థితిలో ఉన్నారని, మరలా వచ్చే సమావేశంలో ఈ గుట్టలను తగ్గించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం అజెండాలోని 25వ అంశంలో గుడ్ విల్ పద్ధతిపై హెచ్చు,తగ్గులు ఎందుకు ఉంటున్నాయని వారు ప్రశ్నించారు. గతములో హెచ్చుగా గుడ్ విల్ పద్ధతి చేయడం, మరి నేడు అతి తక్కువగా గుడ్ విల్ పద్ధతి చేయడంలో అధికారులు యొక్క సమాధానం మాకు తెలపాలని వారు డిమాండ్ చేశారు. కాబట్టి 25వ అంశాన్ని మరలా వచ్చే కౌన్సిల్లో చర్చించడానికి ఆమోదం తెలిపినట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం కమిషనర్ ప్రమోద్ కుమార్ స్పందిస్తూ పార్థసారధి నగర్ లో వచ్చే దుర్వాసన విషయాన్ని తెలియదని వెంటనే చర్యలు చేపడతామని తెలిపారు. తదుపరి హిందూ స్మశాన వాటిక అభివృద్ధిపై ఇప్పటికే తమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం యొక్క సమాచారాన్ని మూడు రోజులు ముందుగా ఇచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. కరోనా సమయములో తీసుకున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాల పెంపు మన చేతుల్లో లేదని, ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు వస్తేనే చర్యలు చేపడతామని తెలిపారు. ఇక బండ గుంత పూడ్చేందుకు, ఆ స్థలం ప్రైవేట్ స్థలం కావున మనం ఎటువంటి చర్యలు చేపట్టడానికి వీలు లేకుండానే తెలిపారు. కానీ మున్సిపల్ స్థలం వరకు పెంచింగు, లేదా గోడ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణములో నీటి కొరత ప్రస్తుతం లేదని, విద్యుత్ మోటార్లు మరమ్మత్తులు ఉన్నందున అప్పుడప్పుడు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. తదుపరి ఇతరత్రా పట్టణ సమస్యలపై కూడా అధికారుల ద్వారా చర్యలు తీసుకొని పరిష్కార దిశగా అడుగు పెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ సాయి కృష్ణ, డి ఈ వీరేష్ కుమార్, ఆర్ ఐ లు బెస్త రవి, శివ,ఆర్వో ఆరిఫ్, టిపిఆర్ఓ విజయభాస్కర్, టిపిఓ అలివేలమ్మ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ
# కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలో నేడు అంగరంగ వైభవంగా జరిగే మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోము శేఖర్, స్థానిక సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచులు నిమ్మల చంద్ర శేఖర్, నరేష్, నీడిమామిడి సింగిల్ విండో పాలసముద్రం గౌనివారిపల్లి అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, రవిమోహన్, నిమ్మల శ్రీధర్ తదితరులు విలేకరులతో మాట్లాడుతు మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర అంటే ఒక వ్యక్తి కాదని అయన మహాశక్తి అని పరిటాల రవీంద్ర పేరు చెప్పితే అప్పట్లో కాంగ్రెస్ పార్టీకీ చెందిన నాయకులకు గుండె దడ ఉండేదాని టిడిపి నాయకులు పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చెందిన భూస్వాములు పెత్తం దారుల కనుసైగాలతో పరిపాలన సాగిస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలపై ఆధిపత్యం చాలాయిస్తూ పేద ప్రజలకు గత కాంగ్రెస్ నాయకులు ముప్పుతిప్పలు పెడుతూ మానాప్రాణాలు సైతం బలిగొన్న వారి గుండెల్లో గునపంలా ఉద్యమించిన విప్లవ వీరుడు పరిటాల రవీంద్ర అంటూ టిడిపి నాయకులు కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి కస్య విగ్రహ ఆవిష్కరణ పెనుగొండ పట్టణంలో మంత్రి సావితమ్మ సారధ్యంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి మండల వ్యాప్తంగా వున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు పెద్దఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, ఆగీరం నాగరాజు, బొబ్బిలి రామ్మోహన్, షామీర్ భాషా, నరసింహులు, ( బైలర్ ) డీలర్ వడ్డే సోము శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వర్గీయ పరిటాల రవీంద్ర జయంతి..

**ఎన్ ఎస్ గేట్ నుండి పెనుకొండ వరకు భారీ ర్యాలీ..**



**రామగిరి మేజర్ న్యూస్:** స్వర్గీయ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా శనివారం పెనుకొండ నియోజకవర్గకేంద్రంలోస్థానిక శాసనసభ్యురాలు , బి.సి.సంక్షేమ శాఖా మంత్రివర్యులు సవితమ్మ ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల టిడిపి నాయకులు నేడు ఉదయం 9:00 గంటలకు నాగసముద్రం గేట్ చేరుకోవాల్సిందిగా కోరుచున్నాము అని టిడిపి నాయకులు తెలిపారు.అక్కడి నుంచి ర్యాలీగా కలిసి పెనుకొండకు వెళ్లి కీర్తిశేషులు పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పిద్దాం అని వారు పిలుపునిచ్చారు.

# సైబర్ వలలో ఆర్కే నగర్ ఉద్యోగి..

**సిబిఐ ఆఫీసర్ల మని ,పలు ఆధార్ నెంబర్లతో మీరు లోన్లు తీసుకున్నారని ,అక్రమ లావాదేవీలు చేశారని, భయభ్రాంతులకు లోను చేస్తూ ఫోన్ కాల్స్. త్రుటిలో తప్పించుకున్న ఉద్యోగి. పోలీసుల ఆశ్రయం. ఉద్యోగుల అకౌంట్లో డబ్బులు సేఫ్.**




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం నగరంలోని ఆర్కే నగర్ లో ఒక ఉద్యోగికి, సిబిఐ అధికారుల అంటూ గత మూడు రోజుల క్రితం ఫోన్ కాల్స్ వచ్చాయి.మీ అకౌంట్లో ఉన్న డబ్బులు, అక్రమ లావాదేవీలు జరిపి సంపాదించారని, మీ ఆధార్ నెంబర్ తో పలు, లోన్లు తీసుకున్నారని ఇదంతా నేరమని ఉద్యోగిని గాబరా పెట్టారు. తర్వాత పోలీస్ డ్రెస్ లో వీడియో కాల్ చేశారు ,తాము కేంద్ర అధికారులమని మీ అకౌంట్ లో ఉన్న డబ్బులు మీరు అక్రమంగా సంపాదించారని మీరు ఎవరికైనా సమాచారం అందిస్తే బయట మఫ్టీలో, ఉన్న మా పోలీసులు అరెస్టు చేస్తారని భయభ్రాంతులకు లోను చేశారు. మీ అకౌంట్లో డబ్బులను ప్రభుత్వ అకౌంటు నెంబరు ఉన్న ,అకౌంట్ నెంబర్ లో మీ డబ్బులు ఆదా చేస్తే మీ డబ్బులు సేఫ్ అని నమ్మబలికారు. ప్రభుత్వ నెంబర్ అంటూ సైబర్ నేరగాల అకౌంట్ నెంబర్ ను ఇచ్చారు.ఇదంతా రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరగాళ్లు, ఉద్యోగికి గాబరా పెట్టారు. పూర్తిస్థాయిలో ఏం చేయాలో దిక్కుతెలీని, పరిస్థితులలో ఉన్న, ఉద్యోగికి ఇలాంటి కాల్స్ వస్తే ఏం చేయాలి అని ఆలోచిస్తున్న తరుణంలో ఆల్రెడీ సైబర్ నేరగాలని,అరికట్టే టోల్ ఫ్రీ నెంబర్ ఉండడంతో, ఆ నెంబర్ కి కాల్ చేశారు. సైబర్ పోలీసులు వెంటనే స్పందించి వారికి ధైర్యాన్ని ఇచ్చి స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని, వచ్చిన కాల్స్ ఏవి అటెండ్ చేయరాదని (డాట్, ఏకేపీ) ఫైల్స్ ను ఓపెన్ చేయరాదని జాగ్రత్తలు చెప్పడంతో ఉద్యోగి సేవయ్యారు.. తన అకౌంట్లో ఉన్న నగదు ఎక్కడికి పోకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతిరోజు ఇలాంటి నేరగాళ్లు (డాట్ ఏకేపీ) ఫైల్స్ లను వాట్సాప్ గ్రూపులలో పంపించి ఎర గా, వేస్తున్నారు , ఏకేపీ ఫైల్స్ ఓపెన్ చేశారా? సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి మీ అకౌంట్ లన్ని వెళ్ళిపోయినట్లే ,,తస్మాత్ జాగ్రత్త (డాట్, ఏకేపీ) ఫైల్స్ ని ఓపెన్ చేయకూడదని, సైబర్ పోలీసులు ప్రతినిత్యం ప్రచారాలు చేస్తూ ఉన్నప్పటికీ ఇలాంటి బాధితులు, తెలిసి తెలియక సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతూనే ఉన్నారు.

# వేడుకగా తెలుగు భాషా దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తెలుగుజాతి, తెలుగు భాష పురాతనమైనవని, తెలుగు భాష మాధుర్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి లక్ష్మీనారాయణ, రీజనల్ చైర్మన్, విశ్రాంత ఎంపీడీవో పి గణేష్ బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, ఉరవకొండ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవాన్ని (గిడుగు జయంతి) ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, తెలుగు భాషా ఔనత్యాన్ని కొనియాడారు తెలుగు భాషకు విశిష్ట సేవలు అందించిన గిడుగు రామ్మూర్తి సేవలను స్మరించుకున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భాషా ద్వారానే చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు అందుతాయని తెలిపారు. అదేవిధంగా మనుషుల మధ్య సామాజిక బాంధవ్యాలను నెలకొల్పుతాయని, మాతృభాషను విస్మరిస్తే మనుగడ కష్టమని, తెలుగే మన కంటి వెలుగు కావాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ విశ్రాంత ఎంపీడీవో పి గణేష్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం అని గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు దేశభాషలందు తెలుగు లెస్స అని కొనియాడిన ఘనత అమ్మ భాష తెలుగని ప్రశంసించారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. తెలుగు భాష దినోత్సవంలో భాగంగా బీఎస్సీ సెకండ్ ఇయర్ విద్యార్థిని ఎన్ హేమావతి తెలుగు తల్లి వేషధారణలో సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యక్షులు ఎం పరమేష్, కళాశాల ఉపాధ్యక్షులు టివిఎన్ మస్తానప్ప, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ రాజేష్, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అయ్యన్న, హిందీ అధ్యాపకులు డాక్టర్ జె. కృష్ణవేణి, ఆంగ్ల అధ్యాపకులు నారాయణస్వామి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరాముడు, రాజశేఖర్, రమేష్, సుధాకర్, నాగేంద్ర, సుజాత, లయన్స్ క్లబ్ సభ్యులు సి. నాగేశ్వరరావు, జి. కె శ్రీధర్, నూరు మొహమ్మద్, వేదమూర్తి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ మహా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో... బొజ్జ గణపతి నిమజ్జనం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా శనివారం అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. ఆయా కాలనీల పరిధిలో భక్తులు పోటీలు పడి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు చెర్లోపల్లి గ్రామంలో హిందూ మహా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు భజనలు చేశారు. వినాయకుడికి ఇష్టమైన వంటకాలు వండి కావలసిన పత్రాలు చేత వినాయక చవితి వ్రత కార్యక్రమాన్ని 3 రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు ప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు వినాయకుడి విగ్రహాలను మేళతాళాలతో సాంప్రదాయ బద్ధంగా ఊరేగించడం జరిగింది. హిందూ మహా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15కేజీల లడ్డును ప్రత్యేకంగా తయారు చేయించి శోభాయామనంగా అలంకరించి గ్రామ వీధులలో మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం లడ్డును హిందూ మహా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు వేలంపాట ద్వారా విక్రయించడమైనది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని రైతులు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలపై సదా



ఉండాలని వారు ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చిన్నారులు యువకులు, తమ నటనా పటిమతో సినీ సంగీతానికి అనుగుణంగా నాట్యం చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. గత రెండు రోజులుగా భక్తుల పూజలందుకున్న విగ్నేశ్వరుడిని భాజా భజంత్రీలు వేద పండితులు మంత్రోక్షారణాల నడుమ నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. జై బోలో గణపతి మహారాజ్ కి జై అంటూ భక్తులు చేసిన నామస్మరణతో నిమజ్జన ప్రాంతం మార్మోగిపోయింది. కాగా అంతకుముందు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఏకదంతుడి కృపకు పాత్రులయ్యారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహాగణపతి ఉత్సవ కమిటీ సభ్యులు కే హర్ష, ప్రశాంత్, ఆర్ చరణ్, కిరణ్, పూజారి హేమంత్, పూజారి యశ్వంత్, ధనుంజయ, బసవరాజు, గ్రామ ప్రజలు, భక్తాదులు పాల్గొన్నారు.

## దుద్దేకుంట గ్రామంలో వినాయక లడ్డు వేలం

### రూ.42,000లు ధర పలికిన లడ్డు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో వాల్మీకి సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వినాయకుని మంటం దగ్గర నిర్వహించిన లడ్డు వేలంపాటలో బోయ కుల్లయప్ప గారి రుద్రప్ప 42 వేల రూపాయలకు వేలంపాటలో వినాయకుని లడ్డు దక్కించుకున్నారు. వేలం పాటలో లడ్డు దక్కించుకున్న రుద్రప్ప కు ఆలయ కమిటీ సభ్యులు పూలమాలవేసి శాలువా తో సన్మానించారు అనంతరం తలమీద వినాయకుని లడ్డు పెట్టుకొని పుర వీధుల గుండా వాయిద్యాలతో వారింటికి చేరుకున్నారు. వేలం పాటలో వినాయక ప్రసాదం దక్కించుకోవడంతో సంవత్సరమంతా మంచి జరుగుతుందని భక్తుడు తెలిపాడు.

## ప్రభుత్వాలు మారుతున్నా పట్టించుకోని పాలకులు

### పెచ్చులూడుతున్న విజ్ఞాన బండారంపై కప్పు

### ఎమ్మెల్యే సారు మీరైనా పట్టించుకోరా ప్లీజ్ ?

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఆపార్టీ ఈపార్టీ అంటూ ప్రభుత్వాలే మారుతున్నాయే తప్ప మండలకేంద్రంలోని గ్రంథాలయం పైకప్పు తీరు మారలేదు. నాటి నుండి నేటి వరకు పాలకులు గ్రంథాలయంపై ఎందుకు ఇంత నిర్లక్ష్యం చూపు చూస్తున్నారనే పాఠకులు బహిరంగనే విమర్శిస్తున్నారు. గ్రంథాలయాలంటే విజ్ఞాన బండారాలని విద్యార్థినుండి వృద్ధుల వరకు వారికి అవసరమయ్యే విజ్ఞానాన్ని నింపే గ్రంథాలయాలను మండలానికి ఒకటి ఏర్పాటు చేశారు. అందులో విద్యార్థులే కాకుండా నిరుద్యోగ యువతకు సైతం అవసరమయ్యే విజ్ఞానాన్ని నింపుకోవటమే లక్ష్యంగా రకరకాల పుస్తకాలను ప్రభుత్వ ఏర్పాటు చేసింది. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా కుందుర్పి విజ్ఞాన బండారం పెచ్చులుడి ఇనుప చువ్వలు దర్శనమిస్తుంది. అనేక సార్లు పాఠకులపై కూడా పైకప్పు పెచ్చులుఉడిపడిన సంఘటనలు







కూడా చోటుచేసుకుంది. వర్షం వచ్చిందంటే పుస్తకాలు ముద్ద ముద్దలగా తడిసిపోతాయని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ప్లాస్టిక్ కవర్ తో కప్పి వాటిని కాపాడుకుంటున్నారు. గత 15 సంవత్సరాలుగా పాలకులు మారుతున్నారే తప్ప ఈ గ్రంథాలయం భవనం అభివృద్ధి కోసం స్థానిక అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు గాని చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అనేకచోట్ల గ్రంథాలయాలకు కొత్త రంగులు వేసి విద్యుత్ అలంకరణతో ఏర్పాటు చేస్తారు. కానీ కుందుర్పి గ్రంథాలయాన్ని బయట నుండి చూస్తే పాడుబడిన భవనంలా కనిపిస్తుంది. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేందర్ బాబు ప్రత్యేక చర్యలు తీసుకొని ఈ గ్రంథాలయ భవనం మరమ్మతులు కోసం నిధులు మంజూరు చేస్తారని మండల ప్రజలు ఆశిస్తున్నారు.

## శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని,శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల నందు శుక్రవారం తెలుగు భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు పర్వతన్న అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ వి. శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాష వ్యవహారిక పితామహుడుగా పేర్కొంటున్న గిడుగు వెంకట రామమూర్తి జీవిత చరిత్రను మరియు తెలుగు భాష కోసం చేసిన విశేషమైన కృషిని గురించి విద్యార్థులు తెలియజేశారు. అలాగే నేటి సమాజంలో విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను గురించి తెలియజేయ చేస్తూ ఆంగ్ల విద్య ప్రభావాన్ని గురించి, పాఠశాల విద్యార్థులు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని గురించి తెలియజేశారు. పాఠశాలలో నృత్య ప్రదర్శనలు విద్యార్థులను అలరించడం జరిగినది. విద్యార్థులు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని గురించి ఉపన్యాసాల ద్వారా వివరించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

### పోలీసులకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు - ఎస్సై నరేంద్ర కుమార్



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంటేశ్వర ఆదేశాల మేరకు శుక్రవారం వినాయక నిమజ్జనంకు గట్టి బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ఐ నరేంద్ర కుమార్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో దాదాపుగా 90% వినాయక నిమజ్జనం పూర్తి చేసినట్లు బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించారని, ప్రజల సహకారంతో దాదాపుగా 90 శాతం వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించామని, పోలీసులకు సహకరించిన ప్రజలకు ఎస్ఐ నరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గట్టి బందోబస్తు నిర్వహించినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

## ఆవులన్నలో ఏకగ్రీవంగా టిడిపి గ్రామ కమిటీలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ గ్రామ కమిటీలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సూచనలతో సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులు డి. పకీరప్ప, ఉపాధ్యక్షులు కె చంద్ర, ప్రధాన కార్యదర్శి బి. మనోహర, కోశాధికారి కె మనోహర, కార్యనిర్వహకులు, మల్లికార్జున గొల్ల రాజు హరిజన గణేష్ కార్యదర్శులు జితేంద్ర, బి.ఆంజనేయులు, వడ్డె ఎర్రిస్వామి, బోయ రామారావు, హెచ్. ఎర్రి స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవులు ఇచ్చిన సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

## జై బోలో మహారాజ్ గణపయ్య

### పల్లె పల్లెనా వెలసిన గణపయ్యకు ఘనంగా నిమజ్జన ఉత్సవాలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** వినాయక చవితి అంటేనే గ్రామాల్లో యువత చెవి కోసుకుంటారనడం లో సందేహం లేదు. ఇందుకు ప్రధాన సాక్ష్యార్థం గ్రామాల్లో నేడు వాడవాడల జరుపుకుంటున్న వినాయక చవితి ఉత్సవాలు కారణమని చెప్పవచ్చును. ఈ నెల 27న ప్రారంభమైన వినాయక ఉత్సవాలు ఆత్మకూరు మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం వినాయక నిమజ్జనం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎస్సై లక్ష్మణరావు ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పోలీసు బందోబస్తు నిర్వహించి, ఘనంగా నిమజ్జోన ఉత్సవాలు కొనసాగించారు. ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో ఎస్సీ పాతకాలనీలో ఏర్పాటు చేసిన నిమజ్జనం ఉత్సవం సందర్భంగా, ఆత్మకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ వరలక్ష్మి వన్నూరప్ప ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ యువకులు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి కాలని వద్ద నెలకొల్పిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో యువకులు దాదాపు 12 అడుగుల గల వినాయక విగ్రహ ఉత్సవానికి ఘనంగా ఊరేగింపు చేస్తూ, నిమజ్జనానికి తీసుకెళ్లారు. అదేవిధంగా స్థానిక భగత్ సింగ్ కాలనీలో ఎద్దుల బండ్లపై వెలిసిన వినాయక విగ్రహం నకు ఘనంగా పూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దళిత కాలనీ యువకులు వెంకటేష్, నాగరాజు, రమేష్, రామంజి, తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పడమటి యాలేరు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కాలనీలో వెలసిన వినాయక విగ్రహ నిమజ్జనం కార్యక్రమంలో అంబేద్కర్ దళిత యువజన సంఘం నాయకులు ఎగ్గిడి ముత్యాలన్న, మనోజ్ శివ శ్రీధర్ అనిల్ శ్రీకాంత్ మురళి సర్దాన్ ఓబుళపతి గ్రామ దళిత సీనియర్, జూనియర్ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత అన్నదాన కార్యక్రమం చేసి, ఘనంగా నిమజ్జన ఉత్సవాలు నిర్వహించారు.

## వినాయక నిమజ్జనంలో గట్టి బందోబస్ ఏర్పాటు చేసిన సీఐ యువరాజ్

### ప్రజలతో మమేకమైన పోలీసులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, డి.ఎస్.పి రవి బాబు ఆదేశాల మేరకు శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని వినాయక నిమజ్జనం గట్టి బందోబస్తు నిర్వహించినట్లు సీఐ యువరాజ్ తెలిపారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలతో మమేకమై వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ యువరాజు మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు పోలీసులకు సహకరిస్తూ దాదాపుగా 80శాతం వినాయకుల నిమజ్జనం పూర్తి చేసినట్లు సీఐ యువరాజు తెలిపారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వినాయక ఉత్సవాల నిమగ్నం కళ్యాణ్ దుర్గం పట్టణంలో ప్రశాంతంగా నిర్వహించామన్నారు. పట్టణంలో కొన్ని చోట్ల మాత్రమే వినాయకులు ఉన్నట్లు సీఐ యువరాజు తెలిపారు. వినాయక అసోసియన్స్ వారు పోలీసులకు సహకరించారని, ఎక్కడ ప్రజలకు ఆటంకం జరగకుండా నిమగ్నం నిర్వహించామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ, డిఎస్పి సహకారంతో స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసులు దాదాపుగా 80మంది దాకా నిమగ్న కార్యక్రమంలో పాల్గొన్నట్లు సీఐ యుగంధర్ తెలిపారు. అనంతరం వినాయక నిమజ్జనంకు, ప్రజలందరూ పోలీసులకు సహకరించారని సీఐ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బ్రాహ్మణపల్లి తాండ సమీపంలోని చెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జనం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో ఆర్డిటి స్కూల్ దగ్గర మూడు రోజులు భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజలు చేసి వినాయకుని యొక్క దర్శనం తీసుకొని ప్రతి కుటుంబము ఆశీర్వాదం తీసుకొని వచ్చే సంవత్సరం కూడా ఇలాగే సంతోషంగా ఉండాలని వినాయక టీం లీడర్లు తెలియజేశారు. అలాగే వినాయకుని యొక్క మూడు రోజులతో పూజించిన లడ్డును వేలం పాటు వేశారు. లడ్డు తీసుకున్న వారికి వినాయకుడు ఎల్లవేళలా వారి కుటుంబాన్ని కాపాడుతడని వినాయక టీం లీడర్ తెలియజేశారు. వినాయక నిమజ్జనం భాగంలో వినాయక టీం లీడర్లు తిమ్మరాజు, శివకుమార్, మురళి, భరత్, నరసింహ, అజిత్, మధు, నాగేంద్ర, నవీన్ కుమార్, కిరణ్ కుమార్, బొమ్మలింగ, వరుణ్, చరణ్, ఆటో మధు, అంజి, తిప్పేస్వామి తదితరులు ఉన్నారు.

## కుందుర్పిలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం






**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో తెలుగుభాష దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ రాధాస్వామి విద్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన, మరియు అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్ప అధ్యక్షతన ఆయా పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు మాట్లాడుతూ గిడుగురామ్మూర్తి జయంతి కార్యక్రమాన్ని తెలుగుభాష దినోత్సవంగా నిర్వహించుకుంటామని దేశభాషలందు తెలుగులెస్స అని దేశంలోని అన్నిభాషల కన్నా తెలుగుభాష గొప్పతనాన్ని, ప్రత్యేకతను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగనాయకులు, మారుతి, దిలీప్ కుమార్, ఉమాదేవి, తేజస్విని, మౌనిక, వీరాదేవి, యామిని, హరిత, కేరళ టీచర్స్ డేనియల్ ప్రణీత, సిన్హా డేనియల్ ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయకుని నిమజ్జనం

### లడ్డు వేలంలో పాల్గొన్న సర్పంచ్ లలితమ్మ



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. కూడేరు సర్పంచ్ లలితమ్మ లడ్డూ వేలంలో పాల్గొన్నారు. కూడేరులో భారీ ఎత్తున 26 వినాయక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లాయి. ఎక్కడ అవాంఛనీయ సంఘటన లు జరగకుండా కూడేరు సిఐ రాజు పటిష్టమైన బందోబస్త చర్యలు చేపట్టారు.

## ఘనంగా పిటిసి వినాయక ఉత్సవ సమితి 39వ వార్షికోత్సవం... అన్నదానం





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కళాశాల పిటిసి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 39వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వినాయక మండపం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రణీత్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ గావించారు.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా కామ్రేడ్ బి గోవింద్ ఎన్నిక

### సిపిఐ ప్రజా సంఘం జనసేవ దళ్ నుండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా రెండవసారి మురళీకృష్ణ ఎన్నిక

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల ఒంగోలులో ఈ నెల 20 నుంచి 25 వరకు జరిగిన ప్రతినిధుల మహాసభల్లో మొట్టమొదటిసారిగా గుంతకల్లు సిపిఐ పార్టీ నుండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా కామ్రేడ్ బి గోవింద్ ఎన్నిక అవడం జరిగింది. సిపిఐ ప్రజా సంఘం జనసేవ దళ్ నుండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా రెండవసారి మురళీకృష్ణ ఎన్నికయ్యారు. గుంతకల్లు సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోవింద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఎం వీరభద్ర స్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ 28వ రాష్ట్ర మహాసభలో ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పండుగ వేడుకలను రెడ్ వాలంటీర్స్ వివిధ కళా నైపుణ్యం కలిగిన ప్రజానాట్యమండలి వారి సాంస్కృతి కళాకారుల వృత్యాలతో ఈ మహాసభలు ర్యాలీ ఆనందోత్సవాలతో బహిరంగ సభ వరకు సాగింది. ముఖ్య ఆహ్వానితులుగా జాతీయప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు జేవి





సత్యనారాయణమూర్తి ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అక్కినేని వనజ, గుజ్జుల ఈశ్వరయ్య తదితరులు నేతృతంలో ఈ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా అనేక వేలాదిమంది కామ్రేడ్లతో ర్యాలీ జరిగింది. అనంతరం బహిరంగ సభలో ప్రధానంగా స్వర్గీయ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాప నివాళులు అర్పించారు. అనంతరం బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలన గురించి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలిస్తున్న విధి విధానాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని, మంచి పరిపాలన అందించాలని, స్మార్ట్ మీటర్లు విధానాన్ని రద్దు చేయాలని పలు అంశాలపై ఘాటుగా సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సిపిఐ పట్టణ సహకార దర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు, దాసరి శ్రీనివాసులు, వెంకట నాయక్, సూర్యనారాయణ, డైమండ్నూరు తదితరులు పాల్గొన్నారు.



## బెలుగుప్పలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం

### పదవ తరగతిలో మొదటి, ద్వితీయ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5000ల నగదు బహుమతి అందించిన ఎస్సై శివ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాష దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎంఈఓ హరికృష్ణ, ఎస్ఐ శివ, ట్రైనీ ఎస్ఐ మహేష్, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ జయరాం రెడ్డి బయోలాజికల్ టీచర్ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శివ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా మొబైల్ వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ లను మంచి కోసం వినియోగించుకోవాలని, ఈ వయసులో ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా చదివే జీవితాన్ని పరమావధిగా మలుచుకోని ఉత్తమ పౌరులుగా మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, 2024 - 25 సంవత్సరంలో 10వ తరగతి లో 550 మార్కులు పైన సాధించిన ఇద్దరు విద్యార్థులకు ఈశ్వరి 572, మధు శ్రీ 569 మార్కులు సాధించిన వీరికి ఒక్కొక్కరికి 5000 చొప్పున 10000 రూపాయలను ఈ సందర్భంగా వారి తండ్రులకు అందజేశారు. నేనిచ్చే ఈ బహుమానం ప్రతి ఒక్క విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో 550 మార్కులు పైబడి ఎక్కువ మంది విద్యార్థులు సాధించాలని కోరారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని క్రీడలలో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా మెడల్స్, బహువతులను అందజేశారు. ఈ బహుమతుల కు మరియు మార్చ్ ఫాస్ట్ సైడ్ డ్రమ్మును ఎంఈఓ మరియు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (గుత్తి) మల్లారెడ్డి 5000 రూపాయలు పాఠశాలకు వితరణగా అందజేశారు. అదేవిధంగా రూ. 2500లు విలువగల మార్చి ఫస్ట్ సైడ్ డ్రంలను జయరాం రెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పూర్వ విద్యార్థి పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంవెంకట ప్రసాద్, కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి , ఉపాధ్యాయులు సరిత, నాగరాజు, సంజీవ్ కుమార్, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో జాతీయ క్రీడా దినోత్సవం





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడాదినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఆగస్టు 29న మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా భారతదేశం అంతట ఘనంగా జరుపుకుంటారు. హాకీ ఆటలో అతను అత్యంత ప్రతిభ కనబరిచి 1928, 1932, 1936 ఒలింపిక్స్ లో వరుసగా మూడు సంవత్సర వరుసగా స్వర్ణ పథకాలు సాధించి భారతదేశం ఘనతను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకొని చదువుతో పాటు క్రీడా స్ఫూర్తిని కూడా కనబరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, సుబ్బరామప్ప, హనుమంతు, పెన్నోబిళేసు, వీరేష్, అరుణ దామోదర్, నాగేష్ బాబు, నాగవేణి, రాజేశ్వరి, రోచనాపాణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## శివాజీ గర్జనతో బయలుదేరిన గజానన వినాయకుడు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర గల గజానన వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించగా శుక్రవారం శ్రీ వినాయక స్వామిని ట్రాక్టర్ పై ప్రత్యేకంగా అలంకరించి విద్యుత్ దీపాలతో మేళా తాళాలతో డిజె సౌండ్లతో ముందుగా వినాయకునికి ప్రార్థన నిర్వహించి శివాజీ మహారాజు శంభో మహారాజు గర్జనతో వీధుల్లోని ప్రజలు చెవులు చిల్లులు పడేలా శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు కొనసాగింది కార్యక్రమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం రామనగర్ నందు గల హెచ్.ఎల్.సి తుంగభద్ర కాలవనందు శ్రీ విఘ్నేశ్వర స్వామిని నిమజ్జనం గావించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ పోలీస్ ఫైర్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాపా, అభిలాష్, మౌర్య ప్రవీణ్, మణికంఠ, రామకృష్ణ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ మెరిట్ లిస్ట్ విడుదల

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా వున్న 18 ఎఫ్ ఎన్ ఓ ,11 శానిటరీ అటెండర్ కమ్ వాచ్ మెన్ పోస్టులకు సంబంధించి అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేసేందుకు గతం లో నోటిఫికేషన్ జారీ అయింది ఇందుకు సంబంధించి ఎఫ్ ఎన్ ఓ పోస్టులకు 396 ,సానిటరీ అటెండర్ పోస్టులకు గాను 478 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో తెలిపారు అలానే కలెక్టర్ గారి అనుమతితో అతి త్వరలో సెలక్షన్ లిస్ట్ కూడా విడుదల చేస్తామని పేర్కొన్నారు.

## శ్రీ షిర్డీసాయి హైస్కూల్లో మాతృభాష దినోత్సవం




కదిరి టౌన్, మేజర్ న్యూస్ : మాతృభాషాదినోత్సవవేడుకలను శుక్రవారం పట్టణంలోని పాట అడపాల వీధిలో ఉన్న శ్రీ షిర్డీసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పసుపులేటి సూర్య తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు వ్యాస రచన, వ్యక్తృత్వ పోటీ లు అందించి బహు మతులు అందించారు. ఈ తెలుగు దినోత్సవ ప్రాధాన్యత గురించి, గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు బాషకు సేవ గురించి అకాడమిక్ డైరెక్టర్ పసుపులేటి సూర్య తేజ వివరిం చారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు తెలుగు బాషా దినోత్సవ ప్రాధాన్యత గురించి ఉపన్యాసం ఇచ్చి తెలుగు బాష అంత రించి పోకుండా బావి తరాలకు అందించి ముందుకు వెళ్లాలని తెలియజేశారు. కార్య క్రమంలో చివరిగా తెలుగు ప్రాధాన్యత గురించి ఆటపాటలతో అలరించారు.

## పూజలందుకుంటున్న వినాయక ప్రతిమలు



నల్లమాడ, మేజర్ న్యూస్ :వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలో అంగ రంగ వైభవంగా వినా యక విగ్రహాలను ఏర్పాటుచేసి పూజల నిర్వహి స్తున్నారు. కొన్ని గ్రామాలలో మూడు రోజులకే వినా యక విగ్రహాలను నిమజ్జన కార్యక్రమా నికి తరలించడం జరుగుతోంది. డప్పు వాయిద్యాల మధ్య జై గణేష్ మహారాజ్ కి అంటూ పిల్లల సందడితో కేరింతల నడుమ సమీప చెరువులలోకి తీసుకెళ్లి నిమజ్జనం నల్లమాడలో ప్రధానంగా వైఎస్ఆర్ సర్కిల్, నాగుల కట్ట ఏరియా, పోలీస్ స్టేషన్ వెనుక వీధి, రామాలయం, ఎస్సీ కాలనీలలో విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతినిత్యం మంట పాల వద్ద గణేష్ నికి పూజల నిర్వహి స్తున్నారు. అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు. ప్రధానంగా ఆదివారం నల్లమాడలో నిమజ్జన కార్యక్రమం నిర్వహిం చినట్లు నిర్వాహకులు తెలియజేస్తున్నారు. వాడవాడలా గణేష్ ని భక్త జనం సందడితో కిటకిటలాడుతున్నాయి.

## లోటస్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా క్రీడా దినోత్సవం

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం వద్ద గల కొల్లకుంట లోటస్ పబ్లిక్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో విద్యార్థులకు ఖో ఖో ఆటను ఆడించారు,జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలను నిర్వహించారు,అగష్టు 29న భారత దేశంలో జాతీయ క్రీడా దినోత్సవం గా గొప్ప హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జరుపుకుంటారు. అనేక క్రీడా పోటీలతో పాటు, ఆటలను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రీడాకారులు ఐక్యం, క్రమశిక్షణ, గౌరవం వంటి విలువలను నేర్చుకునేలా చేస్తారు. క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు క్రీడలను చక్కగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడారు, క్రీడల వల్ల విద్యార్థులలో మానసిక ఉత్సాహం శారీరకద్రత్వం ఏర్పడతాయని ప్రిన్సిపల్ సూర్యనారాయణ అన్నారు, పాఠశాల యాజమాన్యం నీలకంఠారెడ్డి, రజిత్ రెడ్డి ల ఆదేశాల మేరకు పిల్లలకు క్రీడా కార్యక్రమాలను నిర్వహించామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు



# పంట పొలాల పరిశీలన

## - హాజరైన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య, ఏవో తిమ్మప్ప

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని .రంగాపురం, మల్లీ నాయకనపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో ఉన్న పంట పొలాలను శు క్రవారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య, ఏవో తిమ్మప్ప కలసి .గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుసెనగ మరియు కంది పొలాలను వారు పరిశీలించారు. అధిక వర్షాలతో చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వేరుశనగలో ఆకుమచ్చ తెగులు, బూడిద, కుళ్ళు తెగులు పంటను ఆశిస్తున్నాయని ఈ తెగులు వల్ల పంట దిగుబడిలో ప్రభావం చూపుతోందని తెగులు నివారణ కోసము హేక్సకనాజోలు అనే మందును లీటర్ నీటికి 2 ఏం ఎల్ కలిపి పిచికారి చేయాలని రైతులకు వారు సూచించారు.

అదేవిధంగా కంది పంట వేసిన రైతులను మొక్కలను ఒత్తుగా ఉంచకుండా 20 సెంటీమీటర్లకు ఒక మొక్కను ఉంచమని బలహీనమైన మొక్కలను తొలగించమని వారు తెలిపారు. కంది పంటలో వెర్రి తెగులు ఆశించకుండా 60 రోజులకు మరియు 90 రోజులకు ఓమిటే 2 ఏం ఎల్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలని, ఈ విధంగా చేయడం వలన కంది మొక్కలు బాగా పెరిగి దిగుబడులు బాగా వస్తాయని వారు రైతులకు సూచించారు. పత్తి పంట వేసిన రైతులు అందరూ కూడా ఇప్పుడు ఎడతెరపి లేకుండా కురుస్తున్న



వర్షాలకు పంటకు బూడిద తెగులు ఆశించడం జరుగుతుందని, నివారణకు క్యాబేండాజిమ్ 2 జిమ్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలనీ అదేవిధంగా పొలంలో ఎక్కడ కూడా నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం రసం పీల్చే పురుగులు ఆశించకుండా పంటకు ఇమిడాక్లోప్రిడ్ 1ఏం ఎల్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, రైతు సేవ కేంద్రం అధికారి శిల్ప ప్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాచి కుంటలో 14వ శ్రీ వినాయక గెలయర భళగ అద్దూరి వార్షికోత్సవం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాచికుంట గ్రామం నందు వినాయక చవితి సందర్భంగా శ్రీ వినాయక గెలయర బలగ 14వ అద్దూరి వార్షికోత్సవ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రంగవల్లిక పోటీలు మరియు కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు



ఏర్పాటు చేశారు. అలానే మ్యూజికల్ చైర్ పోటీలు, స్కిప్పింగ్, స్పూన్ బ్యాలెన్స్ కార్యక్రమాలు నిర్వహించినట్లు శ్రీ వినాయక గెలేయర బలగా నిర్వాహకులు తెలిపారు. శనివారం క్రికెట్, వాలీబాల్, రాత్రి 9 గంటలకు సంజన మెలోడీస్ ద్వారా నృత్యం పాటల కళాకారులచే ప్రజలను మనోరంజింప చేసే ఆర్కెస్ట్రా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం చెట్లు నాటే కార్యక్రమం చేసిన అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు పురవీధుల గుండా స్వామివారిని ఊరేగింపు చేసి నిమజ్జన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కాచి కుంట శ్రీ వినాయక గెలయర బలగ యువకులు తెలిపారు. అత్యధికంగా భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## బాలిక పరారీ



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రూరల్ పరిధిలో బాలాజీ నగర్ లో నివాసం ఉండే నవ్య శ్రీ ఇంట్లో తల్లిదండ్రులు, మందలించారని అలిగి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. ఇంట్లో ఏ పనులు చేయకుండా ఖాళీగా కూర్చొని ఉండడం అబ్బాయి ఆ బాలికను తల్లిదండ్రులు మందలించడం వల్లే పారిపోయారని పోలీసులు తెలియజేశారు.

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలలో మెడల్స్ సాధించిన అనాటమీ పి.జి. డాక్టర్ రూక్షణ

### - అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా



అనంతపురం, మేజర్ న్యూస్ : ఈనెల 25,26 వ తేదీలలో జాతీయ స్థాయిలో పాండిచ్చేరిలోని జిప్మర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యాలయంలో స్పందన్ 2025 పేరుతో మెడికోలకు జరిగిన ఆటల పోటీలలో స్విమ్మింగ్ పోటీలలో అనంత వైద్య కళాశాల అనాటమీ విభాగం ప్రథమ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని డాక్టర్ కే వై రూక్షణ 50 మీటర్ల బటర్ఫ్లై విభాగంలో సిల్వర్ మెడల్ ను,100 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో బ్రాంజ్ మెడలను జాతీయ స్థాయిలో సొంతం చేసుకుని అనంత కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం కళాశాలకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా తన చాంబర్ కు పిలిపించుకుని శాలువా తో పుష్ప గుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనాటమీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ ఎస్ అహ్మద్ పీర్, డాక్టర్ వాల్మీకి పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షహజీర్, ట్యూటర్లు పునర్జీవన్ కుమార్, ఓతూరు భాను,అనాటమీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహా నాయక్ తదితరులు రూక్షణ ను అభినందించారు.

## రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కొండకుమర్ల సచివాలయ 1,2 పరిధిలోని గ్రామాల రైతులకు యూరియా ఇబ్బందులు పడు తున్నారని యూ రియా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కోవాలని కోరుతూ శుక్రవారం మండల ప్రత్యేక అధికారికి రైతులు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రానికి యూరియా చేరిందని అయితే కొండకుమర్ల సచివాలయాలకు నేటికీ సూర్య కాలేదని దీనితో ఎరువుల దుకాణాల యజమా నులు ముత్యం కొరత చూపుతూ అదనపు భారం మోపుతు న్నారని ఒక్కో బస్తాకు 400 పైగా తీసుకుంటు న్నట్లు వారు ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రామచంద్ర ,నరేష్, ఇతర రైతుల ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శి ఫారూక్‌పై దాడికి ఖండన

కదిరి టౌన్, మేజర్ న్యూస్: గోరంట్ల మండలంలోని కమ్మవారి పల్లి పంచాయతీ కార్యదర్శి ఫారూక్ పైన సచివాలయ సిబ్బంది, అయినా ఇంజినీరింగ్ అసి స్టెంట్ భౌతికంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్య దర్శులు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామ్మోహన్, జిల్లా అధ్యక్షుడు దాదిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి ఖండించారు. మాట్లాడుతూ గోరంట్ల పంచాయతీ కార్యదర్శి ఫారూక్ పై, ఇంజ నీరింగ్ అసిస్టెంట్ చేయిచేసుకుని అత న్ని తీవ్రంగా గాయ పరచడాన్ని దారణమ న్నారు. ఈ సమస్యను ఉన్న తాధికారులు విచారణ జరిపి తప్పు చేసిన వారి తగు చర్యలు తీసుకోని, ఇటువంటివి, పునరావృతం కాకుండా తగు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వామిత్వ కార్యక్ర మాల్లో వివిధ రకాల డిపార్ట్మెంట్ అందరినీ అందులో పనిచేసే విధంగా ప్రభుత్వం వారు విధి విధానాలు ఇచ్చినా కూడా ఈ కార్యక్రమంలో కొన్ని చోట్ల వివిధ కారణాలు చెప్పి సర్వే కి ఎవరు సరిగ్గా పాల్గొనడం లేదు. అందువలన ఈ పనిని పూర్తిగా పంచా యతీ కార్యదర్శులు మీద అధికారులు పని ఒత్తిడికి పెట్టడం తో పంచాయతీ కార్య దర్శులు తీవ్ర మనో వేదన కి లోనవు తున్నారని, ప్రభుత్వం వారు ఎన్నో కార్యక్ర మాలు చేపడుతున్న అందులో సచివాల సిబ్బంది సరిగ్గా పాల్గొనడక పోవడం తో, పని ఒత్తిడి మొత్తం పంచాయతీ కార్యదర్శులు పై నెట్టి వేయడంతో పంచా యతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఉన్నతాధికారులను ఈ కార్య క్రమంలో అన్ని డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధి కారులు సిబ్బంది కలసిమెలసి పాల్గొనే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాము. ఈ కార్య క్రమంలో జిల్లా పంచాయతీ కార్య దర్శులు ఈశ్వర్ శ్రావణ్ గోపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి గోపీనాథ్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలపై పెరిగిన దాడులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం పైగా పాలనలో మహిళలు, యువతులు, బాలికలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పార్వతీ ప్రసాద్, పద్మావతి విమర్శించారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలు రోజుకు పెట్రేగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రధాని నరేంద్ర మోడీ బేటి పడావో బేటి బచావో పేరుకు మాత్రమే చెబుతున్నారు తప్ప ఎక్కడ కూడా ఉన్న చట్టాలు పట్టిష్టపరచాలన్న జరుగుతున్న... దాడులు అరికట్టాలన్న ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనంతపురం జిల్లాలో గౌరవప్రదమైన సీటులో ఉండి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎన్టీఆర్ అమ్మని అఘోరపరిచే విధంగా మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వానికి కొంచెం కూడా విచక్షణ జ్ఞానం లేకుండా.... అరికట్టే పరిస్థితి ఎక్కడా లేకపోగా ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోలేకపోవడం చూస్తుంటే మహిళలపై ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూడా మహిళలపై నేరాలు పెరిగిపోయాయని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో అనంతపురం నగర అధ్యక్ష కార్యదర్శులు యశోద, జానకి ,సింగనమల నియోజకవర్గ కార్యదర్శి అధ్యక్షులు ఆజ్ బీ, లక్ష్మీదేవి ,జూనియర్ ,జానకి, హరీఫా ఫరీదా అరుణ, లీలమ్మ ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు సూచనలు



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇనగలూరు,తోనసనపల్లి గ్రామాలలో జిల్లా ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త రామసుబ్బయ్య, మండల వ్యవసాధికారి నాగరాజు పత్తి, మొక్కజొన్న, రాగి,వేరుశనగ పంటలను రైతులతో కలిసి సందర్శించి శుక్రవారం రైతులకు ఆ పంటలలో పాటించవలసిన నూతన యాజమాన్య పద్ధతులు,సస్య రక్షణ పద్ధతులను,ఎరువులు వాడకం గురించి చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి నాగరాజు రైతులతో మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ లో పంట నమోదు గురించి తెలియజేయడం జరిగింది. రైతు లందరూ కూడా వాళ్లు ఏ పంట వేశారో ఈ క్రాప్ బుకింగ్ లో నమోదు చేసుకోవాలని,అదేవిధంగా కాళీగా బీడు భూములు ఉన్నట్లయితే పంట వేయకుండా ఖాళీగా ఉందని ఈ పంట లో నమోదు చేసుకోవాలని తెలిపారు. శాస్త్రవేత్త రామ సుబ్బయ్య మాట్లాడుతూ యూరియా బస్తాకు బదులుగా నానో యూరియా లీటర్ నీటికి 3-5 మి.లీ కలిపి స్ప్రే చేయటం ద్వారా మామూలు బస్తా కంటే కూడా మంచి ఫలితం వస్తుందని, పంట ఎదుగుదల బాగుంటుందని , దాని ప్రాముఖ్యత, ఉపయోగాలు దాన్ని ఎలా వాడాలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కావున రైతు సోదరులు నానో యూరియా మరియు నానో డిఏపి లను వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాథులకు వీడ్కోలు

- అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా వైభవంగా వినాయక నిమజ్జనం
- రాచానుపల్లి చెక్ డ్యాంలో ఏర్పాట్లు చేసిన అధికారులు, పోలీసులు





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలు, కాలనీలో, పరిసర గ్రామాలలో ఏర్పాటుచేసిన గణనాథులకు ప్రజలు శుక్రవారం వీడ్కోలు పలికారు. రెండు రోజుల నుంచి విశేష పూజలు అందుకున్న గణనాథులను మూడవ రోజు నిమజ్జనానికి ప్రజలు తరలించారు. అక్కంపల్లి, రాచానుపల్లి, సిండికేట్ నగర్, తో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు ట్రాక్టర్లు, ఆటోలు, టాటా ఏసీ వాహనాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుని వినాయక విగ్రహాలను గ్రామాలలో ఊరేగిస్తూ... యువత రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ... డప్పు వాయిద్యాల మధ్య... డాన్సులు చేస్తూ ... ఉత్సాహంగా.... ఉత్సాహంగా గణనాథులను నిమజ్జనానికి తరలించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వినాయక విగ్రహాలను రాచానుపల్లి గ్రామ సమీపంలోని అక్కమ్మ గార్ల గుడి వద్ద ఉన్న చెక్ డ్యామ్ లో నిమజ్జన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన క్రేన్ల సహాయంతో వినాయక విగ్రహాలను చెక్ డాంలో నిమజ్జనం చేశారు. రూరల్ సీఐ శేఖర్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఇలాంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.రాచానుపల్లి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నిమజ్జనం సందర్భంగా చెక్ డాం వద్ద ప్రత్యేక టెంట్ ఏర్పాటుచేసి ... నీటి సౌకర్యం కల్పించారు. నిమజ్జనంకు వచ్చిన ప్రజలకు తగిన సలహాలు సూచనలు అందించారు. పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు.


## డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ బాధ్యతలు స్వీకరణ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గా పి దావూద్ శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఆఫీసులో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే. సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ రమణ, నజీర్, కలీం, సోహెల్, మన్సూర్, బషీర్, ఫక్రుద్దీన్, బాబ్జాన్, రఫీక్, అబ్దుల్ రజాక్, ఇందాదుల్లా, కలీం, ఆర్షద్, అయాజ్, అమీనుద్దీన్, ఉమర్ ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఉర్దూ భాషాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. సిరాజుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఒక తెలుగు ఎస్జీటీని కేటాయించాలని ఉర్దూ విద్యార్థులు ఉన్న ప్రతి తెలుగు మీడియం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఒక ఉర్దూ ఎస్ జి టి ని కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు.




## నోటీసులు అందుకున్న వికలాంగులు దరఖాస్తు చేసుకోవాలి

### ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్



అగళి మేజర్ న్యూస్ : వికలాంగుల వెరిఫికేషన్ లో భాగంగా వివిధ కారణాలతో ప్రభుత్వం నుంచి నోటీసులు అందుకొన్న వికలాంగులు ఈనెల 31 లోపు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇదివరకే దరఖాస్తు చేసుకొన్నా వికలాంగులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇదివరకు దరఖాస్తు చేసుకోని వారు పాత సదరం పత్రాలతోపాటు, ఆధార్ కార్డు, ఇటీవల కొత్తగా జారీ చేసిన సదరం పత్రాలతో ఎంపీడీఓ కార్యాలయం లో సంప్రదించాలన్నారు.వికలాంగుల కోటాలో వితంతువులు, వృద్యాపు పెన్షన్ లను కొందరు తీసుకుంటున్నారని,అలాంటి వారిని వితంతువులకు వితంతు కోటాలో, వృద్యాప్య లకు వృద్యాప్యా కోటాలోకి మార్చడం జరిగిందన్నారు. కావున వికలాంగుల పెన్షన్ కు అర్హత కాని వారు ఈవిషయాన్ని గమనించాలన్నారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై దృష్టి



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : అనంతపురం:లిజిల్లా గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఐక్యవేదిక ప్రతినిధులు రాయలసీమ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డ్ సచివాలయ ఉద్యోగుల సీనియార్టీ జాబితాను త్వరగా ప్రకటించాలని వారు కోరారు.ఐక్యవేదిక వినతిపై సానుకూలంగా స్పందించిన నాగరాజు, వీలైనంత త్వరలో పకడ్బందీగా సీనియార్టీ జాబితాను విడుదల చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ జాబితా ప్రకటన కోసం ఉద్యోగులు చాలాకాలంగా ఎదురుచూస్తున్నారని, ఇది వారి పదోన్నతులకు, ఇతర ప్రయోజనాలకు దోహదపడుతుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వి. లక్ష్మీనారాయణ, డి. సుధాకర్, యు. మల్లికార్జున, సిరాల చంద్ర, వర ప్రసాద్, శివ శంకరయ్య, వినయ్, మంజునాథ్, మహేష్ నాయక్, మల్లన్న, రవికుమార్, రమేష్, ఆదినారాయణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## తాగునీటి బోరు కేబుల్ వైరు చోరీ

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇనగలురు పంచాయతీలోని తొనసనపల్లి గ్రామం నందు రామాపురం రోడ్డు దగ్గర పంచాయతీ వాటర్ వర్క్ స్కీం బోరు యొక్క పైపులు మరియు కేబుల్ వైర్లు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్,సర్పంచ్ మంజమ్మ శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మోటారు కాలిపోయినందున దానిని రిపేర్ చేయిం చుటకు గాను మోటార్ పంపు మరియు పైపులు కేబుల్ వైర్లు బయటకు లాగి మెకానిక్ రంగనాథ్ కు చెప్పి అగళి కి పంపించారు. ఇంతలో బోరుబావి దగ్గర ఉన్న పైపులు కేబుల్ వైర్‌ను గురువారం రాత్రి దొంగలు దొంగలిం చుకుపోయారు. ఇంతకుముందు కూడా కేబుల్ వైరు, స్టార్టర్ ను పలుమార్లు కత్తిరించి అపహరించారని ఈ దొంగతనాలపై పలుమార్లు స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం అయిన దన్నారు. కానీ ఇప్పటివరకు దొంగలను మాత్రం పట్టుకోలేదన్నారు. కావున గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా చేయు స్టార్టర్లు కేబుల్ వైర్లను పైపులను ఎత్తుకెళ్లే దొంగలపై రాత్రిపూట  గ్రామ ప్రజలే ప్రత్యేక నిఘా ఉంచి స్టార్టర్ మోటర్ కేబుల్ దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించాల్సి ఉంటుందని సర్పంచ్ మంజమ్మ , సెక్రటరీ రంగ రంగనాథ్ లు కోరారు.

## ఉత్తమ ఆదాయ కండక్టరుగా అవార్డు అందుకున్న రామకృష్ణ



కదిరి, మేజర్ న్యూస్:  కదిరి డిపో నందు కండక్టరు గా పని చేస్తున్న జి.రామకృష్ణ 2024-25 నందు అత్యధిక ఆదాయం అనగా ప్రతి కిలో మీటరుకు రూ.56.32 చొప్పున ఆదాయం తెచ్చి నెంబరు 1 కండ క్టరు గా శ్రీ సత్యసాయి జిల్లాలో నమోదు కాబడ్డారు. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా ప్రజారవాణా అధికారి మధుసూదన్ నుండి వచ్చిన  ప్రశంశప త్రమును కదిరిడిపో మేనేజరు బి.మైనోద్దీన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఉత్తమ రీజియన్ కండక్టర్ అవార్డు కదిరి డిపో కు చెందిన రామకృష్ణ కు రావడము చాలా ఆనందముగా వున్నదని కదిరి డిపో  మేనేజరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజరు పెద్దన్న, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషి యేషన్ నాయకులు బైరిశెట్టి, రవి నాయక్, ఆఫీసు సిబ్బంది బాలునాయక్, క్రిష్ణయ్య, నబీరసూల్, షామీర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి విశేష పూజలు



కదిరి, మేజర్ న్యూస్: వినాయక పర్వదినం సందర్భంగా పట్టణం లో  పెద్ద ఎత్తున వినాయక ప్రతిమలను కొలువు తీర్చారు. ఇందులో భాగంగానే  సోమగుట్ట వీధిలో మురగన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక ప్రతి మను కొలువు చేర్చారు. వినాయకుడికి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వచ్చి వినాయకుడికి పూజలు నిర్వ హిస్తున్నారు. సెప్టెంబర్ 2న వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండప నిర్వహకులు  ఆర్. వెంకటేశ్వర్లు, ఆర్. అనిల్ కుమార్, హరి, లిఖిత్ తదితరులు  పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ తెలుగు భాష దినోత్సవం..



మడకశిర రూరల్ న్యూస్: మడకశిర మండల పరిధిలో గల బుల్ల సముద్రం సూర్య విద్యానికేతన్ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా..తెలుగు భాష దినోత్సవం కార్యక్రమాన్ని సూర్య విద్యానికేతన్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వకృత్యం పద్యాలు పాటల పోటీ తెలుగు తల్లి సాంప్రదాయ వేషధారణ గిడుగు రామ్మూర్తి వేషధారణలు నృత్యాలు లాంటివి  నిర్వహించడం జరిగినది.

# జిల్లా టాప్ - 6లో ఉండాలి..

- అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి..
- అన్ని చెరువులకు నీరందించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలి.
- అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తీసుకోవాలి..
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రత, ఇతర అంశాల్లో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్ -6 లో ఉండేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, మున్సిపాలిటీలలో శానిటేషన్, ఇరిగేషన్, ఐసిడిఎస్, యూరియా, విద్యుత్ శాఖ, ఏపీఐఐసి భూ సమస్యలు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓలు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, తదితర శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల అమలులో రాష్ట్రంలో అనంతపురం జిల్లా 4వ స్థానంలో నిలవడం పట్ల మున్సిపల్ కమిషనర్లకు అభినందనలు తెలిపారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాణ్యత మరింత పెంచాలన్నారు. సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మున్సిపల్ సేవల పరిధిలో రోజు ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నారా, మీ పరిధిలో చెత్తకుప్పలను 24 గంటలలోపు తొలగిస్తున్నారా లేదా, మున్సిపాలిటీలో డ్రైనేజీలు పరిశు భ్రం చేస్తున్నారా అన్న అంశాలకు సంబంధించి మరింత పురోగతి చూపించాలని, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్లు పరిశీలన చేయాలన్నారు. రోజు ఇంటి నుంచి చెత్త సేకరించాలని, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ అంశంలో జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉండేలా పనిచేయాలన్నారు. ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో 304 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉండగా, ప్రతి చెరువులకు నీరు నింపేలా, భూగర్భజలం పెంచేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. వచ్చే వారం రోజుల్లో 50 చెరువులకు నీరు నింపేలా చూడాలని మైనర్ ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని దానిని కొనసాగించాలని, రైతు సేవ కేంద్రాలు, డిసిఎంఎస్ లలో అవసరమైన చోట ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో, ప్రైవేట్ చోట ఎరువుల అమ్మకాలపై విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు మానిటర్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకాలను రికార్డ్ చేస్తున్నారా లేదా అనేది చూడాలని, ఎక్కడైనా ఎరువుల నిల్వ అయిపోతే వెంటనే తెలియజేయాలన్నారు. ఒక హెక్టార్ కు ఎంత ఎరువులు కావాలి అనేది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జాయింట్ టాస్క్ ఫోర్స్ తోపాటు తాము కూడా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం జరుగుతుందని, అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 21 సబ్ స్టేషన్ లో ఉండగా, వాటి చుట్టూ భూమి తీసుకుని సోలార్ ప్లాంట్లు పెట్టి గ్రీన్ ఎనర్జీని జనరేట్ చేయడం కోసం పీఎం కుసుమ్ కింద 111 మెగావాట్ల సోలార్ జనరేషన్ కోసం అవసరమైన 499.5 ఎకరాలకు సంబంధించిన భూమి అవసరమవుతుందని, ఇందుకు సంబంధించి ప్రైవేట్ భూమిని రైతుల దగ్గర కొంటామని కంపెనీ వారు చెబుతున్నారని, ఇందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో తాము కూడా ఒక సబ్ స్టేషన్ తనిఖీ చేయడం జరుగుతుందని, ఆర్డీఓలు కూడా వారి పరిధిలో సబ్ స్టేషన్లను తనిఖీ చేయాలని, వారం రోజుల్లోపు భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపీఎస్పీసీఎల్ పరిధిలో అల్ట్రా మెగా సోలార్ పార్క్ కోసం అవసరమైన భూమిని సేకరించాలన్నారు. గుంతకల్లు, సింగనమల, రాయదుర్గం నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల కోసం ఒక్కోచోట 50 ఎకరాల భూమిని గుర్తించాలని తహసీల్దారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు



మడకశిర,రూరల్ న్యూస్: మండల పరిధిలోని చందకచెర్ల గ్రామంలో శుక్రవారం వినాయక నిమజ్జన వేడుకలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించి, శుక్రవారం మూడవ రోజు వినాయకుని నిమజ్జనం వేడుకలను గ్రామస్తులు, మహిళలు, యువకులు ఎంతో ఆనందోత్సాహాల మధ్య వినాయకుని భక్తి గీతాలతో నృత్యాలు చేస్తూ నిమజ్జనం వేడుకలను  నిర్వహించారు.

## చికిత్స పొందుతున్న పంచాయతీ కార్యదర్శికి పరామర్శ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి ఫరూక్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని వైయస్సార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంచాయతీ కార్యదర్శి ఫరుక్ ను  రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్  , పెద్ద శ్రీనివాసులు గ పంచాయతీ కార్యదర్శులు బెన్నీ బాబు, రఘునాథ్ రెడ్డి ,రాఘవ పరామర్శించారు. వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుపై దాడి అమానుషమని, భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది స్నేహభావంతో కలిసి మెలిసి పనిచేయాలని కోరారు. ఈ సంఘటనపై విచారణ జరిపి ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా జాతీయ క్రీడా.. తెలుగు భాషా దినోత్సవం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శుక్రవారం స్థానిక బాలికోన్నత పాఠ శాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు రమణప్ప, వెంకటాచలపతి మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని కృష్ణరాయులు, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని ఆధునికలు తెలుగు భాషను కొనియాడారన్నారు. అతి పురా తనమైన గొప్ప సాంస్కృతిక వార సత్వం గుర్తింపు కలిగిన మన మాతృ భాష తెలుగు భాష అని వారన్నారు. ఉపాధి ఉద్యోగాల నిమిత్తం ఏ భాషను వినియోగించిన మా తృ భాషను మరవ రాదన్నారు. మానసిక శారీరక వికాసానికి, ఐకమత్యానికి వారధిగా నిలచే క్రీడలను ప్రతి ఒక్కరూ సాధన చేయాల న్నారు. క్రీడల ద్వారా సమాజంలో ఎందరో క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన హాకీ క్రీడా కారుడు ధ్యాన్చంద్ తన ప్రతిభ చాటి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారు అన్నారు. క్రీడల ద్వారా ఎందరో సాధారణ వ్యక్తులు సైతం గుర్తింపు ప్రఖ్యాతి పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రమా దేవి, పిడి రేఖ, విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

అగలి మేజర్ న్యూస్ : స్థానిక ఆదర్శ పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం మరియు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రధానాచార్యులు వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగుభాష గొప్పతనం గురించి తెలియజేశారు. మిగతా ఉపాధ్యాయులు మాతృమూర్తిని, మాతృభాషను, మాతృదేశమును మరిచిన నాడు మానవ మనుగడ కష్టం అవుతుందన్నారు. తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని ఉపాధ్యాయులు పద్యాల రూపంలో, పాటల రూపంలో తెలియజేశారు. జాతీయ క్రీడా దినోత్సవమునకు కారణమయిన ధ్యాన్ చంద్ యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు ప్రకాష్, రామంజి,నాగభూషణ, శంకరయ్య, నారాయణ స్వామి, మధు, శేఖర్, చంద్రబాబు నాయుడు,శకుంతల, ప్రియాంక,నాగరత్నమ్మ పవిత్ర అటెండర్ నాగరాజువిద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భాష్యం విద్యాసంస్థల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల్లో తెలుగు భాషా దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ తెలుగు అధ్యాపకుడు డాక్టర్ నాగభూషణం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగులో ఉన్నటువంటి మాధుర్యాన్ని తెలుగు భాష అమ్మ అనే పదం నుంచి మొదలైందని మనకు ఏదైనా దెబ్బ తగిలినప్పుడు అమ్మ అని తెలుగులో మాత్రమే మాట్లాడుతున్నామని దేశంలో అంతరించిపోతున్నటువంటి భాషల్లో తెలుగు ఒకటిగా ఉన్నదని మన భాషను కాపాడుకోవాలని ఆయన ఎంతో భావోద్వేగంతో మాట్లాడారు . కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్ తెలుగు ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతపురం జిల్లా జడివో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ ,హెచ్ఎమ్ షకీలా బేగం, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు.

## తెలుగుతల్లికి ఎస్ఎల్టిఏ వినతి




అనంతపురం విద్య మేజర్ న్యూస్: తెలుగు భాష అమలు పట్ల ప్రభుత్వ ధోరణికి నిరసనగా ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని 'తెలుగు తల్లికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి ప్రాథమిక విద్యను మాతృభాషలో కొనసాగించాలని, తక్షణమే అధికారభాషా సంఘాన్ని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మనసును తెలుగు తల్లి మార్చాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షుడు వై.ఆదిశేషయ్య, ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్, ఆదిమూర్తి, శివమూర్తి, వలి, నాగరాజు, రాజునాయక్, విశ్వనాధరెడ్డి, లక్ష్మినారాయణ లతో పాటు ఏపీ స్టేట్ ఎంప్లాయిస్ అసోషి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయభాస్కర్, ఏపీ యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి వచ్చి తమ సంఘీభావాన్ని తెలిపారు.

## వికలాంగుల పెన్షన్లపై క్లారిటీ ఇచ్చిన జిల్లా కలెక్టర్..



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా మొత్తం పింఛన్లు 2,80,471.. రూ. 123.86 కోట్లు అందించనున్నాం.. రివేరిఫికేషన్ దివ్యంగా, ఆరోగ్య పింఛన్ల పూర్తి అయిన మొత్తం 38,410... రివేరిఫికేషన్ కు పంపని మొత్తం పింఛన్లు : 9263.అనర్హులుగా తేలిన పింఛన్లు : 9601 ఇందులో 7,399 మందికి సెప్టెంబర్ 1న పింఛను అందిస్తాం.40 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న తాత్కాలిక, సర్టిఫికెట్లు కలిగిన వారికి పింఛను కొనసాగింపు.మెంటల్ రిటార్డేషన్ ఉన్న 18 ఏళ్ల వయస్సు నుంచి 35 ఏళ్ల పిల్లలకు పెన్షన్ అందిస్తాము.. మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాలకు అప్పీలు చేసుకున్న 5241 మందికి పింఛన్ వస్తుంది.. 2202 పింఛన్ల వారు ఇప్పటివరకు ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయంలో అప్పీళ్లు చేసుకోలేదు..ఆగస్టు 30 తేదీ సాయంత్రం 5 గంటల వరకు అప్పీళ్లు చేసిన అందరికీ సెప్టెంబర్ 1న పింఛన్ చెల్లింపు జరుగుతుంది.

# భాష్యం విద్యాసంస్థల్లో ఘనంగా ఒలంపస్ క్రీడల లోగో లాంచింగ్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల్లో ఘనంగా ఓలంపాస్ క్రీడల లోగోను లాంచ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహమ్మద్ అలీ డి ఎస్ డి ఓ అనంతపురం జిల్లా పాల్గొన్నారు.భారతదేశ క్రీడల్లో పేరు ప్రతిష్టలు సంపాదించడానికి కారణమైన వ్యక్తి ధ్యాన్చంద్. ఈయన 29 ఆగస్టు 1905 వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో జన్మించారు. 1928, 1932, 1936 ఒలంపిక్స్ లో హాకీ జట్టుకు బంగారు పథకాన్ని అందించారు. ఆస్ఫూర్తిని ఎంతోమందిలో పెంపొందించడానికి క్రీడల పట్ల ఆసక్తిని కలిగించడానికి ఆయన జయంతి నాడే జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తోంది కేంద్ర ప్రభుత్వం ఆరోజు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఆటగాళ్లకు పురస్కారాలను అందిస్తుందన్నారు.
మన దేశంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కు ప్రత్యేకంగా ఒక పుస్తకం ఉన్న ఏకైక పాఠశాల భాష్యం అని పిల్లలను తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పిల్లల విద్యతోపాటు క్రీడలకు సమాన అవకాశాలను కల్పిస్తున్న ఏకైక విద్యాసంస్థ భాషమని భాష్యం విద్యాసంస్థల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.




కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణగారు వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జేడివో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎమ్ షకీలా బేగం, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు.

# మతాలకతీతంగా వినాయక చవితి వేడుకలు

### ఎర్రనేలకొట్టాలలో అన్నదాన కార్యక్రమం – ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అనంత

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కుల మతాలకతీతంగా వినాయక చవతి వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వినాయక చవతి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు శుక్రవారం నగరంలోని ఎర్రనేలకొట్టాలలో వరసిద్ధి వినాయక చౌక్ వద్ద వైసీపీ మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు ఆలూరు మహ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు పలువురు వైసీపీ నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కుల మతాలకతీతంగా పీర్లపండుగ, వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. నిర్వాహకులు చేపట్టిన ఉత్సవ కార్యక్రమాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరగాలని, ప్రజలందరిపై ఆ గణేషుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



కార్యక్రమంలో కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర, నగర అధ్యక్షులు చింతా సోమశేఖరరెడ్డి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఎద్దుల అమరనాథరెడ్డి, శివారెడ్డి, స్థానిక నాయకులు రాజు, హనుమంతు, రాముడు, ఇర్షాద్, అజీజ్, ఖాదర్, పవన్, చరణ్, భార్గవ్, షాషు, జగదీష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

అమడగూరు, మేజర్ న్యూస్:మండలంలోని కందుకూరుపల్లి గ్రామానికి చెందిన అంజనప్ప కుమార్తె వివాహ వేడుకలో మండలం లోని పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. నూతన వధూవరులు వరలక్ష్మి, సోమశేఖరను ఆశీర్వదించారు. ఈ ఈ వివాహ వేడుకలో తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటి శ్రీనివాస్ రెడ్డి, గుండువారిపల్లి మధు రెడ్డి, పెద్దన్న, ఉత్తప్ప, రమణ, నంజప్ప యనమల గంగలప్ప, రామాంజులు,నరసింహులు, జయరాం, నాగరాజు, , సోమశేఖర్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక ఉద్యోగి సుధాకర్ కుటుంబ సభ్యులకు రూ.95 లక్షల ఇన్సూరెన్స్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని అగ్నిమాపక ఉద్యోగి,సుధాకర్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. అగ్నిమాపక శాఖ వారు బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ లో ఇన్సూరెన్స్ చేసిన క్రమంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ఫైర్ మాన్ సుధాకర్ కు 95, లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను కుటుంబ సభ్యులకు అందజేసిన బ్యాంక్ అధికారులు. అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## పరిటాల జయంతికి తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు



ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం రామ గిరిలో నిర్వహించిన స్వర్గీయ పరిటాల రవి జయంతి కార్య క్రమానికి మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం శ్రేణులు తరలి వెళ్లారు. స్వర్గీయ పరిటాల రవి జయంతి సందర్భంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు. స్వర్గీయ పరిటాల రవి కాంస్య విగ్రహాలను పరిటాల కుటుంబీకులు ఆవిష్క రించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పరిటాల శ్రీరామ్ కు ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం ర్యాలీ

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం శాసనకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం లను పురస్కరించుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు, క్రీడలు శారీరక ధృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక క్రీడా తరగతులు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

# తెలుగు భాష అభివృద్ధికి పాటుపడదాం - టీడీపీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ అదేశాలతో టీడీపీ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ వద్ద తెలుగుబాష దినోత్సవంను ఘనంగా జరువుకున్నారు. తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జై తెలుగుతల్లి జై గిడుగు రామ్మూర్తి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున లు మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యం కోసం తెలుగుబాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేశారని ఆయన తెలుగు భాష గొప్పతనం తెలుగు భాష మాధుర్యం గురించి ప్రాబల్యం తీసుకోచ్చారని తెలుగు భాష గొప్పదనాన్ని ఆయన సేవలను స్మరించుకోవాలన్నారు. తెలుగువారందరు అమ్మలాంటి కమ్మనైన భాష తెలుగు భాషను మరవద్దని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# సాదు చెట్టి సంఘం ప్రెసిడెంట్ జిసి శ్రీధర్‌ను ఘనంగా సత్కరించిన సినీ డైరెక్టర్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో సాదు చెట్టి సంఘం ప్రెసిడెంట్ జిసి శ్రీధర్ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సినీ డైరెక్టర్ అంచి వెంకట్ ఈ సందర్భంగా జి సి శ్రీధర్ ను దృశ్యాలవా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అంచి వెంకట్ మాట్లాడుతూ ఇటీవల ఏజీ క్రియేషన్స్ బ్యానర్ పై జయరాం రెడ్డి సమర్పించు "వస్తా నీ వెనక " సినిమా ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ క్లాప్ కొట్టి ప్రారంభించారని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నానని అలాగే నిర్మాతలు గా అంజు కుట్టి సౌజన్య రెడ్డి, బాబు ప్రసాద్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. ఈ చిత్రంలో లిఖితేశ్వర్ రెడ్డి హీరోగా మనోజ్ఞ హీరోయిన్ గా తొలి పరిచయం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా తను సుపరిచితుడు జిసి శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అందరినీ ఆప్యాయంగా పలకరించే మిత్రుడిని ఘనంగా సత్కరించడం జరిగిందని అలాగే మూవీ చిత్రీకరణలో భాగంగా పలు విషయాలు చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# రేపు విశ్వబంధుత్వ దినోత్సవంలో మెగా రక్తదాన శిబిరం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బ్రహ్మకుమారిస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ అమరాపురం నందు ఈనెల 31న ఆదివారం విశ్వబంధుత్వ దినోత్సవ శుభ సందర్భముగా మెగా రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడం జరిగిందని ఓంశాంతి నిర్వాహకులు బ్రహ్మకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ రాజయోగిని ప్రకాశమణి దాది వారి 18వ పుణ్యస్మృతి దినోత్సవం సందర్భముగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదు ప్రతి మూడు సెకండ్లకు ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతుంది ప్రమాదాలు శస్త్ర చికిత్సలకు క్యాన్సర్ చికిత్స సమయంలో రక్తం తరచుగా మానవాళి మనుగడకు చాలా అవసరం మనిషి మరొకరికి ఇవ్వగల అత్యంత విలువైన బహుమతి రక్తదానం ద్వారా మీరు ఇతరులకు కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చు అన్నారు. అలానే రక్తదానం చేయడానికి అర్హులు వయస్సు 18 నుండి 65 సంవత్సరాలు ఉన్నవారు, బరువు కనీసం 50 కిలోలు, హిమోగ్లోబిన్ కనీసం 12.5 గ్రాడిఎల్ /డిఎల్, పల్స్ నిమిషానికి 50 నుండి 100 బిట్స్ మధ్య ఉండాలి, రక్తపోటు రక్త ప్రసరణ సాధారణ పరిమితుల్లో ఉండాలి, ఉష్ణోగ్రత శరీర ఉష్ణోగ్రత సాధారణంగా ఉండాలని ఇలాంటివారు రక్తదాన చేయడానికి అర్హులని తెలిపారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న టిడిపి కన్వీనర్

చిలమత్తూరు, మేజర్ న్యూస్ :మండలంలో వినాయక చవితి పర్వదినం సంద ర్భంగా గ్రామాలలో ప్రజలు వినాయక విగ్రహాలను కొలువు తీర్చి పూజలు చేశారు. శుక్రవారం మండలంలోని బి. శెట్టిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు వినాయక నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. అనంతరం నిమజ్జనం కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ నారాయణప్ప, శ్రీరామప్ప, తలారి తర్కారి నారాయణప్ప , నారాయణ స్వామి, ఎనుముల, శివ, సురేష్, తెలుగు యువత నాయ కులు విశ్వనాథ్ రెడ్డి, మంజు, కృష్ణమూర్తి , చంద్ర, సురేంద్ర యాదవ్,వెంకటేష్, సురేష్, సత్యం, గట్టు అంజి, జనసేన నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జనం చేపట్టండి : ఎస్పీ

## రాచానపల్లి, పంపనూరు సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రాంతాలను సందర్శించిన జిల్లా ఎస్పీ.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా వ్యాప్తంగా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా...అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ.జగదీష్ సూచించారు. శుక్రవారం ఆయన రాచానపల్లి, పంపనూరు సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రాంతాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. గణేష్ ప్రతిమలను కాలువ నీటిలో నిమజ్జనం చేయడాన్ని పర్యవేక్షించారు. ఎలాంటి ఘటనలకు జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా... నిమజ్జనం ప్రాంతాలలో వృద్ధులు, పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. నిమజ్జన ప్రక్రియకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బారికేడ్లు ఏర్పాటు చేయడం తో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ



రహదారి గుండా వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కల్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎస్పీ.జగదీష్ వెంట అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్ , పీఎస్సై సాయి, తదితరులు వెళ్లారు.

# పదో రోజు పోటా పోటీగా క్రికెట్ టోర్నీ

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో శుక్రవారం జరిగిన అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పదోవ రోజు పోటీలు ఉత్కంఠభరిత వాతావరణంలో కొనసాగాయి. నాలుగు మ్యాచ్‌లు నిర్వహించగా, ఎనిమిది జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. క్రీడాభిమానులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై ఆటగాళ్లకు ఉత్సాహం నింపారు. మొదటి మ్యాచ్‌లో రెబల్ స్టార్స్ జట్టు అర్జున్ వారియర్స్ జట్టుతో తలపడి అద్భుత ప్రదర్శన చేసింది. శక్తివంతమైన బ్యాటింగ్‌తో 55 పరుగుల తేడాతో విజయం సాధించి తమ ప్రతిభను చాటుకుంది. రెండవ మ్యాచ్‌లో ఎగ్ రైస్ టీం మరియు బీ.డీ.పీ. యూత్ సూపర్ కింగ్స్ జట్లు మధ్య ఆసక్తికర పోటీ సాగగా, ఎగ్ రైస్ టీం 32 పరుగుల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది.

మూడవ మ్యాచ్‌లో గరుడంపల్లి వారియర్స్ మరియు ఇండియన్-లెవెన్స్ సీనియర్స్ కే.టి.సీ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ పోరులో ఇండియన్-లెవెన్స్ సీనియర్స్ కే.టి.సీ జట్టు దూకుడు ఆటతీరుతో గరుడంపల్లి వారియర్స్‌పై 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. నాల్గవ మ్యాచ్‌లో మైట్ వారియర్స్ జట్టు కాలనీ బాయ్స్ జట్టుపై ఆధిపత్యం చెలాయించి 58 పరుగుల తేడాతో విజయం సాధించింది.శుక్రవారం జరిగిన నాలుగు పోటీలలో అద్భుతమైన



ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు అందజేయబడ్డాయి. అందులో నవీన్ (రెబల్ స్టార్స్), మందల నారాయణస్వామి (ఎగ్ రైస్ టీం), అజ్జు (ఇండియన్-లెవెన్స్ సీనియర్స్ కే.టి.సీ) శ్రీకాంత్ (మైట్ వారియర్స్) ఈ గౌరవం దక్కించుకున్నారు. వారికి బీజేపీ నాయకులు జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, కోచ్ పృధ్వి, కోచ్ రాజశేఖర్, సుబ్బరాయునిపేట పవన్ కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణంలో ఎరువు దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పట్టణంలో శుక్రవారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వాసు ప్రకాష్, సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర భూపతి, మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు కలిసి ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. భవాని ఫర్టిలైజర్, మాకం ఎంటర్ప్రైజెస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా భవాని ఫర్టిలైజర్ షాప్ నందు రూ. 3,98,600, మాకం ఎరువుల షాపు నందు రూ. 74 వేలు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎరు వుల దుకాణం రూ.1,86,650 విలువ గల వ్యత్యాసాలను గుర్తించినట్లు తెలిపారు. వీటి ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నేడు శనివారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ శుక్రవారం ప్రకటన లో పేర్కొన్నారు.కావున ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు అందరూ హాజరుకావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అక్రిడేషన్ ఉన్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కావాలని తెలిపారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన పత్తి చంద్రశేఖర్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ వేదికగా నిర్వహిస్తున్న సేనతో సేనాని కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి గురించి, సత్య సాయి జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు

# గొప్ప మేధావి గిడుగు వెంకట రామమూర్తి

## - కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున

తాడిపత్రి, మేజర్ న్యూస్:గొప్ప మేధావి గిడుగు వెంకట రామమూర్తి అని కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున అన్నారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం భగత్ సింగ్ నగర్ 30 వార్డ్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాష పై ఆయన చేసిన సేవలను కొనియాడారు. క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విశ్వవిఖ్యాత క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చందు జయంతిని క్రీడా దినోత్సవం గా జరుపుకోవాలని మనందరికీ గర్వకారణం అని కొనియాడారు. అలాగే క్రీడా దినోత్సవం పురస్కరించుకొని క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శైలజ, పిడి కేశవ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పర మతాన్ని గౌరవిద్దాం.. మన మతాన్ని ప్రేమిద్దాం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వినాయక భక్త మండలి 26వ వార్డు నందు మత విశ్వా సాలకు సామరస్యానికి ప్రతీకగా పర్యా వరణ హిత వినాయకుడిని మౌలానా ఖాద్రి, పాస్టర్ సర్వేశ్వ రరావు, మత పెద్దలు దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆరోగ్యవంతులగా, సుఖ సంతోషాలతో బాగుండాలని, అందు లో మనం ఉండాలి.. మనమందరం పర మతాన్ని గౌరవిద్దాం.. మన మతాన్ని ప్రేమిద్దాం. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్య క్రమంలో హరి ప్రసాద్, మౌలానా షకీల్, మహ మ్మద్ అలీ జిన్న , సయుబ్, మునిరత్నం, వినాయక భక్తమండలి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వినాయక చవితి పర్వదినం సంద ర్భంగా మండల కేంద్రం లో పలు ప్రాంతాలలో కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పిం చిన వినాయక విగ్ర హాలను శుక్రవారం కమిటీ సభ్యులు. ప్రజ లు మంగళ వాయి ద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి నినాదాలు మధ్య ప్రత్యేకంగా అలం కరించిన వాహనాలపై ఏర్పాటు చేసి పుర వీధులలో ఊరేగిం చారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వ హించారు. యువత పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జన కార్యక్ర మానికి వినాయక విగ్రహ ప్రతిమలను తరలించడం జరిగింది. నిమజ్జనం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అర్బన్ సి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

## వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి శుక్రవారం హైదరాబాద్ వాసులు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఉచిత వాస్తు సలహాలకు సుదూర ప్రాంతాల నుండి ఆశ్రమానికి వచ్చే వారికి ఉచిత వాస్తు సలహాలను అందించడమే కాకుండా వారికి వసతి సదుపాయం అదేవిధంగా భోజన సదుపాయం కల్పించి, ప్రతిరోజు ఆశ్రమంలో నిత్య అన్నదానం వంటి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న పండిట్ ధనుంజయ స్వామికి సన్మానించడం పట్ల నియోజకవర్గ ప్రజలు భక్తాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్లాస్టిక్ వినియోగంపై ఆకస్మిక తనిఖీ
### - మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్.



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక మున్సిపల్ పరిధిలోని వాల్మీకి సర్కిల్ వద్ద ఉన్న ఓ హెూటల్ ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా హెూటల్ లో ప్లాస్టిక్ వినియోగించినందుకు హెూటల్ యజమానికి 5000 రూపాయల జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థలు, చిరు దుకాణాలు అందరూ ప్లాస్టిక్ నిషేధంపై పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. కానీ అక్కడక్కడ కొందరు ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్టు సమాచారం తెలుసుకొని ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.

# నవ తరానికి తెలుగు గొప్పతనాన్ని తెలియచేద్దాం
### - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, మేజర్ న్యూస్: నవ తరానికి తెలుగు గొప్పదనాన్ని తెలియచేద్దా మని నగర మేయర్ మహ మ్మద్ వసీం పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవంను పురస్కరించుకుని నగర మేయర్ మహమ్మద్ వసీం నగరంలోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ వ్యావహారిక భాషోద్యమ మూల పురుషుడు శ్రీ గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకొంటున్నామన్నారు. పాఠశాల స్థాయి నుంచి మన విద్యార్థులకు తెలుగు భాష నేర్పించడం ద్వారా మాతృ భాష విలువ భవిష్యత్ తరాలకు అందిద్దామన్నారు. తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులను తలుచుకోవడమే కాకుండా వారి అడుగుజాడల్లో నడుస్తూ తెలుగు భాషను కాపాడుకుందామని ఆయన



సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్ ,కమల్ భూషణ్,వైసీపీ నేతలు చింతకుంట మధు, గోపాల్ మోహన్ , కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో రైతులకు మేలు..
### - డిఏఓ సుబ్బా రావు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇఫ్కో సంస్థ నూతనంగా అందిస్తున్న నానో యూరియా ద్వారా రైతులకు అధిక భారం, శ్రమ తగ్గు తుందని, పర్యావరణానికి హాని కల గదని, రైతులు నానో యూరియా విని యోగాన్ని విరివిగా చేపట్టాలని డిఏఓ సుబ్బారావు పేర్కొ న్నారు. శుక్రవారం మండల పరిధిలోని సానేవారిపల్లి గ్రామం లోని రైతు సేవా కేంద్రా న్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు అవసరమైన నత్రజని పోషకాల నిమిత్తం యూరియా వినియోగం చేపట్టడం జరుగుతుందని, గతం లో గుళికల రూపంలో ఉన్న యూరియాను నత్రజని నిమిత్తం విని యోగించడం జరిగిం దని, ప్రస్తుతం నూతన సాంకేతిక విధానము లో ద్రవ రూపంలో రూపొందించిన నానో యూరియా వినియోగించడం సుల భ తరమన్నారు. గుళికల రూపంలో ఉన్న యూరియా వినియోగంలో నత్ర జని 50 శాతం ఉండగా, ద్రవరూ పంలోని నానో యూరియాలో నత్రజని 80 శాతం ఉంటుం దన్నారు. గుళికల రూపంలో ఉన్న యూరియా కరిగి మొక్కకు అందడానికి సమయం పట్టేదని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా మొక్కలకు నేరుగా నత్రజనిని అందిస్తుంది అన్నారు. వేస్టేజీ తక్కువ అవుతుంది అన్నారు. ఒక ఎకరాకి 45 కేజీల బస్తాన్ గతంలో వినియో గించడం జరిగేదని ప్రస్తుతం 500 ఎంఎల్ ద్రవరూప నానో యూరియాను ఒక ఎకరాకి వినియోగించే అవకాశం ఉంద న్నారు. రైతులు తమ పొలాల వద్దకు



వస్తాలను తరలిం చడానికి అయ్యే రవాణా ఖర్చు దీని ద్వారా తగ్గుతుందని తెలిపారు. చిన్న బాటలు కావడం వల న రైతులు తేలికగా పొలం వద్దకి తీసుకొని వెళ్లే వీలు కలుగు తుందన్నారు. ధర వ్యత్యాసం తక్కువ అన్నారు, నానో యూరియా నేరుగా మొక్కలకు అందడం, తరలించే వ్యయం తగ్గడం, వేస్టేజ్ తక్కువ కావడం రైతు లకు మేలు కలిగిస్తుం దిని తెలిపారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో ఎరువులు, సంసారం హారక మందులు, యూ రియా స్టాక్ వివరా లను సిబ్బంది నుండి తెలుసు కున్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏడిఏ సనావుల్లా, ఏ ఈ ఓ మనోహర్, విహెచ్ఎ పవన్ కళ్యాణ్, టిడిపి నాయకులు కార్తీక్ నాయుడు పలురు రైతులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం 3వ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పీ.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.లావణ్య రామ్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థిని విద్యార్థులు తెలుగు తల్లిగా,గిడుగు వెంకట రామమూర్తి, గురుజాడ అప్పారావు,కవయిత్రి మొల్ల,తాళ్ళపాక తిమ్మక్క మొదలగు వేషధారణలో వచ్చి వారి గురించి వివరించారు. ఇందుకు గాను ప్రతి తరగతిలోను మొత్తం విద్యార్థులకు తెలుగులో ప్రశ్న వినోదం క్రీడను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి ఆంగ్ల భాష చదువుతో పాటు మన మాతృ భాషైన తెలుగు భాష,తెలుగు జాతి గొప్పతనం గురించి తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## వ్యాయామం అలవాటుతో దృఢత్వం
### - క్రీడా దినోత్సవంలో ఎస్వీ కళాశాల వైస్ చైర్మన్ సి చక్రధర్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రోజూ గంట పాటు వ్యాయామం అలవాటు చేసుకోవాలని స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి పిలుపునిచ్చారు. హాకీ దిగ్గజం ధ్యానంద్ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని ఎస్వి కళాశాలలో క్రీడాపోటీలు నిర్వహించారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో భాగస్వామ్యం కావాలన్నారు. యోగా, వ్యాయామం, ఇతర క్రీడలను ఎంచుకుని దృడంగా ఉండాలన్నారు. వియాత్నంలో చాలా మంది ఉదయం 6 గంటల నుంచి వ్యాయామం చేస్తుంటారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్,ఏవో, శ్రీనాథ్, వ్యాయమ అధ్యాపకులు యం.శ్రీనివాసులు నాయక్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సెక్యూరిటి గార్డులను శ్రమను దోచుకుంటున్న సేవా సుప్రీం ఏజెన్సీ

**– ఇచ్చే అరకొర వేతనాలూ నాలుగు నెలలకు ఒకసారి వేతనాలు చెల్లింపు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సెక్యూరిటిగార్డులతో సేవాసుసుప్రీం ఏజెన్సీ వెట్టి చాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటుకుంటుంది. 2019 నుంచి గురుకుల పాఠశాలల్లో సేవా సుప్రీం ఏజెన్సీ సెక్యూరిటిగార్డులను నియమించి సేవలు అందిస్తోంది.. అయితే ప్రభుత్వం నుంచి ఒక్కొక్క సెక్యూరిటిగార్డుకు ఏజెన్సీకు రూ.14,000 వేలు నుంచి రూ. 16,000 ఇస్తుంటే... సేవా సుప్రీం ఏజెన్సీ మాత్రం సెక్యూరిటి గార్డులకు నెలకు రూ.8వేలు నుంచి రూ. 10 వేలు వరకు మాత్రమే చెల్లిస్తుంది. ఇచ్చే అర కొర వేతనాలు కూడా నెల నెల సక్రమంగా చెల్లించకుండా... మూడు నుంచి నాలుగు నెలలకు ఒకసారి ఇస్తుంది. అప్పుడు కూడా నాలుగు నెలల వేతనాలు కూడా ఒకేసారి ఇవ్వకుండా... రెండు నెలల వేతనాలు మాత్రమే జమ చేసి...మిగిలిన రెండు నెలలు కోత పెడుతున్నారు.దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఇలా ఒక్కొక్క సెక్యూరిటి గార్డుపై సేవా సుప్రీం ఏజెన్సీ రూ. 5 వేలు చొప్పున మిగిలించుకుని వారిని శ్రమదోపిడికి పాల్పడుతూ... కోట్ల రూపాయలను పడగలెత్తుతున్నారు. కనీసం పాఠశాలలో పనిచేసే సెక్యూరిటిగార్డులకు యూనిఫామ్‌లు, రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించేందుకు టార్చ్ లైట్లు ఏజెన్సీ నిర్వాహకులు ఇవ్వడం లేదు. ఈఎస్ఐ, ఈపీఎఫ్ కార్డులు సక్రమంగా చెల్లించకుండా ఆ సొమ్ము ఎక్కడికి వెళ్లుతుందో దిక్కుతెలియడం లేదు. దీంతో పాటు జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సెక్యూరిటి గార్డులు నియమించేటప్పుడు కూడా... సదరు వ్యక్తుల నుంచి జిల్లా స్థాయిలో ఏజెన్సీ ప్రతినిధులు ఉద్యోగం పేరుతో వేల రూపాయిలు వసూలు చేసుకుంటున్నారని విమర్శలున్నాయి. ఏజెన్సీ ప్రతినిధులు డబ్బుల వసూళ్లపై పోలీసు స్టేషన్లకు ఫిర్యాదులు వెళ్లిన సందర్భాలున్నాయి. ఉద్యోగం పేరుతో డబ్బులు తీసుకుని... తిరిగి వెనక్కు ఇవ్వలేదని ఎంతో మంది బాధితులు ఏజెన్సీ ప్రతినిధులపై డిసివో కార్యాలయంలో గతంలో ఫిర్యాదులు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సెక్యూరిటి గార్డులు, స్వీపర్లను ఆప్కస్‌లో చేర్చడం వల్ల సెక్యూరిటి గార్డులకు కనీస వేతనాలతో పాటు... ఉద్యోగ భద్రత లభిస్తుంది. ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటిగార్డులు కోరుతున్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ను అందజేసిన కండక్టర్



కదిరి, మేజర్ న్యూస్: బస్సులో ప్రయాణం చేస్తూ సెల్ఫోన్ పోగొ ట్టుకుంది. ప్రయాణి కురాలు పోగొట్టుకున్న సెల్ఫోన్ కండక్టర్ కే. హరికుమార్ కంట పడింది. ఇందుకు సంబంధించి వివరా లు ఇలా ఉన్నాయి. కదిరి నుంచి వేపూరి కోటకు వెళుతూ కదిరికి చెందిన గుండం శంకరమ్మ బస్సులో సెల్ఫోన్ పోగొట్టు కున్నది. బస్సు మదన పల్లి కి వెళ్ళగా బస్సు లో సెల్ ఫోన్ కు కాల్ వచ్చింది. బస్సులో ఎవరో ఫోన్ పోగొట్టు కున్న విషయాన్ని బస్సు కండక్టర్ కే హరికుమార్, డ్రైవర్ టి.జెడ్. ఖాన్ తెలు సుకున్నారు. ఫోన్ పోగొట్టు కున్న ప్రయాణికురాలి ఈశ్వరమ్మ కుమారుడు దినేష్ మాట్లాడారు. బస్సులో ఫోన్ పోగొట్టు కున్నామని మాది కదిరిని అడ్రస్ తెలియ పరిచారు. దీంతో కండక్టర్,డ్రైవరు ఫోన్ తన వద్ద ఉంచుకొని ప్రయాణి కురాలు ఈశ్వరమ్మకు అంద జేశారు. బాధితులు కండక్టర్ డ్రైవర్ నిజాయితీని మెచ్చు కొని కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆసుపత్రి వద్ద పేదలకు, ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం లో విద్యార్థులకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు మా అన్నయ్య పురుషోత్తమ రెడ్డి, పద్మావతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేశామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సదాశివ, జగన్నాథ్, లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మోటార్లు ఏర్పాటు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి పార్నపల్లి నుంచి వచ్చే తాగునీటి పంపింగ్ దొరిగల్లు పంప్ హౌస్లో రెండు మోటార్లు ఉండగా ఒక మోటార్ గతవారం కాలి పోవడం జరిగింది. ఒకే మోటార్ తో నీటిని పంపిణీ చేసే దానికి ఆలస్యం అవుతుం డడంతో శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చొర వతో ఆ కాలిపోయిన మోటార్ స్థానంలో రూ. 6.5 లక్షల రూపా యల వ్యయంతో కొత్త మోటర్ను అమర్చడం జరిగింది. ఉదయం నుండి దాన్ని అమర్చి కదిరికి దొరిగల్లు పంప్ హౌస్ నుండి రెండు మోటార్లతో పంపింగ్ ప్రారంభించడం జరి గిందని, వార్డుల వారీగా మంచినీటిని సరఫరా చేయడం జరుగు తుందని కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ కె.ఎస్. దిల్షాదున్నిసా బహావుద్దీన్ తెలిపారు. సకాలంలో సహక రించిన మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, డీఈ, ఏఈ, వర్క ఇన్స్పెక్టర్లకు , వాటర్ వర్క్స్ సిబ్బందికి అభినం దనలు తెలియజేశారు.

# వ్యవసాయంపై సమీక్షలు నిర్వహించలేరా..?

## మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో సాగవుతున్న పంటలు, కావాల్సిన మందులు, ఎరువులు తదితర వాటిపై సమీక్షలు కూడా నిర్వహించలేరా అని మాజీ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం పుట్టపర్తి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ పంటల సాగు కోసం జిల్లాకు 4 వేల టన్నుల యూరియా కావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 2వేల టన్నుల మాత్రమే సరిపడా కావడం జరిగింది అన్నారు. జిల్లాకు వచ్చిన యూరియా, కాంప్లెక్స్, ఫాటోస్ తదితనం ఎరువులు రైతులకు అందకుండా పక్కదారి పడుతున్నాయని, రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులను రైతులకు అందిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కొంతమంది వ్యాపారులు మాఫియాగా ఏర్పడి ఎరువులను అక్రమంగా నిలువ చేసుకొని రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని, ఆ విషయంపై ప్రజా ప్రతినిధులు, ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. గత వైకాపా ప్రభుత్వంలో నెలలో ప్రతి శుక్రవారం వ్యవసాయంపై సమీక్షలు నిర్వహించే వారమని, మండల స్థాయి నుంచి సమస్యలను జిల్లాకు, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసేవారమని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయంపై సమీక్షలు నిర్వహించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు ఎందుకు ప్రయత్నించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కేంద్రం నుంచి అవసరమైన ఎరువులను తెచ్చుకుంటుందని, కేంద్రంతో కలిసి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం అవసరమైన ఎరువులు ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. గత వైకాపా ప్రభుత్వంలో శ్రీ సత్య సాయి జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, 60 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్లతో భవనాలు నిర్మిస్తే వందల మందికి ఉపాధి లభిస్తుందని, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైకాపా పట్టణ కన్వీనర్ రవి నాయక్, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి తోపాటు వైకాపా నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ఎంజెపి పాఠశాల, కళాశాల జాతీయ క్రీడా దినోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక మహాత్మ జ్యోతి బాపూలే ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాల కళాశాల, జాతీయ క్రీడా దినోత్సవం, అలాగే తెలుగు మాతృభాషా దినో త్సవం ను ఘనంగా నిర్వహించారు. ప్రధానా చార్యులు పి ఆర్ సుందర్ రాజు మాట్లాడుతూ తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి గురించి ధ్యాన్ చంద్ గురించి వక్తలు తెలిపారు. విద్యా ర్థులు తమ మాతృ భాషపై ప్రేమను వ్యక్తం చేస్తూ కవితలు, వ్యాసాలు, పాటలు ప్రసంగాలు చేశారు. తెలుగు భాషా మహా త్యాన్ని, సాంస్కృతిక సంపదను, మన సంస్కృతిలో దాని ప్రాధాన్య తను వివరించారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యా ర్థులలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య పరిరక్షణ, జట్టు భావన, క్రీడల ప్రాధా న్యత గురించి ఉప న్యాసాలు నిర్వహించబడినవి. వివిధ క్రీడా పోటీలు నిర్వహిం చగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యా పకులు జయసింహ నాయుడు,అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చందన, తెలుగు భాష ఉపా ధ్యాయులు శకుంతలమ్మ, లక్ష్మీ నారాయణ, రంజిత్, తెలుగు అధ్యాపకులు ఎం.రాజేష్, వ్యా యామ ఉపాధ్యాయులు, లక్ష్మణ్ మూర్తి, వేణు, విద్యా ర్థులు ఇతరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుం బాన్ని పరామర్శించిన వైఎస్ఆర్ సీపీ నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు భాస్కర్ రెడ్డితండ్రి ఆది నారా యణ రెడ్డి అనా రోగ్య కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, వైసిపి నాయకులు మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, సర్పంచ్ ఆదినా రాయణ, వైస్ ఎంపీపీ అంజనరెడ్డి, కో ఆప్షన్ బషీర్, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి డీలర్ నరస, బీసీ సెల్ రామాంజి, మైనార్టీ సెల్ అన్సార్, కమిటీ సభ్యులు నంజిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్



అనంతపురం, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొ న్నారు. నగరంలోని పలు డివిజన్ లలో ఏర్పాటు చేసిన వినాయకులకు మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్ కమల్ భూషణ్‌తో కలసి పూజలు నిర్వహిం చారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఆయా కార్యక్రమా లలో పలువురు వైసీపీ నేతలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గిడుగు సేవలు స్ఫూర్తిదాయకం

### డాక్టర్ నల్లాని రాజేశ్వరి ఘన నివాళి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామ హుడు గిడుగు రామ్మూర్తి పంతులు సేవలు స్ఫూర్తిదా యకమని ప్రముఖ సామాజికవేత్త, కాలమిస్ట్, కేంద్ర ప్రభుత్వ 'రాజ్యమహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత డాక్టర్ నల్లాని రాజేశ్వరి అన్నారు. గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడని కొనియాడారు. గిడుగు జయంతి, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అనంతపురం నగరంలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లాని రాజేశ్వరి మాట్లాడుతూ, ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి గిడుగు మూలపురుషుడన్నారు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు అని ప్రశంసించారు. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం"గా నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. సరిత, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ నగరూరు రసూల్, వి. ఫిరోజా, ఎన్ఎస్ఎస్ పీవోస్ బాబా ఫక్రుద్దీన్, భార్గవి, సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.